# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 249 | శుక్రవారం 05 -09 -2025 | పేజీలు : 12 | వెల-3






## ఫేక్‌లపై ఉక్కుపాదం

తప్పుడు ప్రచారాలపై ఉదాసీనత వద్దు..
సోషల్ మీడియా కట్టడికి చట్టం
విధివిధానాల కోసం ఉపసంఘం..
తప్పుడు విమర్శలు చేస్తే కఠినచర్యలు
కూటమి నేతలను ఎవరు విమర్శించినా
కలిసికట్టుగా స్పందించండి
క్యాబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

2లో

## ఏపీలో గిరిజనులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు

గిరిజనులకు 5 కిలోల బదులు 14.2 కిలోల గ్యాస్ కనెక్షన్లు
దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం
రాష్ట్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయానికి ఆమోదం
సీఎం చంద్రబాబు హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల్లో 23,912 కుటుంబాలకు లబ్ధి
ప్రభుత్వంపై రూ.5.54 కోట్ల అదనపు ఆర్థిక భారం

2లో



## ఢిల్లీలో మంత్రి లోకేశ్..

### నేడు ప్రధాని మోదీతో భేటీ

మంత్రి నారా లోకేశ్ గురువారం రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. శుక్రవారం ఉదయం ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమవుతారు.

ఈ ఏడాది 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' ప్రధాన కార్యక్రమం విశాఖపట్నంలో జరిగిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమ నిర్వహణ ప్రణాళికతోపాటు, యోగాకు అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాచుర్యం కల్పించడంపై సిద్ధం చేసిన నివేదిక (టేబుల్ బుక్)ను ప్రధానికి లోకేశ్ అందిస్తారు. కాగా, పుస్తకాలు, మ్యాప్‌లు, చార్టులు, పెన్సిళ్లు తదితరాలపై జీఎస్టీ తగ్గింపును స్వాగతిస్తున్నానని లోకేశ్ తెలిపారు.

## డ్రగ్స్ మాఫియాపై ఏపీ సర్కార్ యుద్ధం..

హోంమంత్రి అనిత అధ్యక్షతన ఉపసంఘం భేటీ
హాజరైన నారా లోకేశ్, కొల్లు రవీంద్ర తదితర మంత్రులు
డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఈగల్ బృందం సభ్యులు, ఇతర ఉన్నతాధికారులు హాజరు

2లో



కవితపై తెలంగాణ జాగృతి నేత రాజారాం యాదవ్ తీవ్ర ఆగ్రహం

2లో



## ఎరువుల దుకాణంపై రాళ్ల దాడి

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం యూరియా బస్తాల కోసం రైతులు కన్నెర్ర చేశారు. ఎరువుల దుకాణం వద్ద బస్తాలు పంపిణీ చేస్తుండగా.. రైతులు ఎగబడగా యాజమాని షాపు మూసివేసి వెళ్లిపోవడంతో ఆగ్రహించిన రైతులు మూసివున్న దుకాణంపై ఇటుకలు, రాళ్లతో దాడి చేశారు. స్థానిక సూర్య థియేటర్ సమీపంలోని మన గ్రోమోర్ సెంటర్‌లో బుధవారం 330 (12 టన్నుల) యూరియా బస్తాలు వచ్చాయి. అయితే దుకాణం యాజమాని కొన్ని బస్తాలే ఇచ్చి రేపు మళ్లీ ఇస్తామని చెప్పి షాపు బంద్ చేసి వెళ్లిపోయాడు. గురువారం ఉదయం కూడా దుకాణం మూసివేసి వెళ్లిపోవడంతో ఆగ్రహించిన రైతులు దుకాణంపై ఇటుకలు, రాళ్లతో షాపుపై దాడి చేశారు. దుకాణం ముందు కర్రలు వేసి నిప్పు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు మన గ్రోమోర్ గోదాం తాళాలు పగులగొట్టి యూరియా బస్తాలను తీసుకువెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు.

-మిగతా2లో

## మానుకోటలో రైతుల తిరుగుబాటు

దుకాణం ముందు నిప్పు
యూరియా కోసం అన్నదాతల ఆందోళన
హుస్నాబాద్‌లో పొన్నం ఆఫీసు వద్ద ధర్నా
పలు జిల్లాల్లో రాస్తారోకోలు



## మోహిత్‌పై ప్రశ్నల వర్షం



కేవీఎస్ ఇన్‌ఫ్రాపై లోతుగా ఆరా
ఇతర కంపెనీల లావాదేవీలపైనా... హార్డ్ డిస్కులు, రికార్డులు స్వాధీనం

2లో

## బాబు రాజకీయ అరాచకవాది



సజ్జల భార్గవరెడ్డి అమాయకుడు
సిట్...పత్రికల బ్యూరోగా పనిచేస్తోంది
లిక్కర్ స్కామ్ జరగనే జరగలేదు
కేసులు పెట్టే అధికారులు, నేతలకుమూడేళ్ల తర్వాత మ్యాజిక్ మొదలవుతుంది
వైసీపీ నేత సజ్జల హెచ్చరికలు

## మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన ఏపీ కేబినెట్..



సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం
ఎన్ని అడ్డంకులు ఎదురైనా డీఎస్సీని విజయవంతం చేశారంటూ లోకేశ్ పై ప్రశంసలు
72 కేసులు వేసినా లోకేశ్ ధీటుగా ఎదుర్కొన్నారంటూ కితాబు

2లో

# ఫేక్‌లపై ఉక్కుపాదం

సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు.. పోస్టుల నివారణకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. చట్టం విధివిధానాల రూపకల్పనకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమిస్తూ క్యాబినెట్ భేటీలో నిర?యం తీసుకున్నారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత ఉపసంఘంలో సభ్యులుగా ఉంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వంపైన, కూటమి నేతలపైన సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై లోతైన చర్చ జరిగింది. ఈ సందరరేగా సీఎం మాట్లాడుతూ, కొత్త చట్టం రూపకల్పనపై ఉపసంఘం ద ృష్టి సారిస్తుందని సీఎం పేర్కొన్నారు. భావప్రకటన స్వేఛ ేఉండొచ్చు కానీ అది శ్రుతి మించకూడదన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు తెరిచేవారికి ఆధార్ అకౌంటబిలిటీ లాంటిది ఉండేలా చట్టం తీసుకురావాలని పలువురు మంత్రులు సూచించారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. సామాజికమాధ్యమాల కట్టడికి న్యూజిలాండ్‌లో బలమైన చట్టాలు ఉన్నాయని, సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు కూడా ఇచ్చిందని, వీటన్నింటినీ సమగ్రంగా అధ్యయనం చేయాలని మనోహర్ సూచించారు. తిప్పికొట్టకపోతే ప్రభుత్వానికి దెబ్బ: కుప్పానికి క ృష్ణా? జలాలు అందిస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు నీళ్లే రావడం లేదంటూ ఫేక్ పోస్టులతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, యూరియాపైనా అలాంటి తప్పుడు ప్రచారాలే చేసి, రైతులను తప్పుదారి పట్టిస్తూ వారిని ఆందోళనకు గురి చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు సమర్థవంతంగా తిప్పికొట్టలేక పోయారని సీఎం అభిప్రాయపడ్డారు. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వానికి డ్యామేజి జరగకముందే మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాల్సిన అవసరం ఉందని, వారే చొరవ తీసుకుని ఎక్కడైనా సమస్య ఉంటే పరిష్కరించాలని సూచించారు. సుగాలిప్రీతి తల్లి ఆరోపణలపై సీఎం స్పందిస్తూ... సుగాలి ప్రీతి కుటుంబం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ స్పందిస్తూ.. సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా నిలిచినందుకు చివరికి రాజకీయంగా తననే లక్ష్యంగా చేసుకుంటున్నారని, స్వార్థరాజకీయాల కోసం చేసే విషప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కేసును సీబీఐకి అప్పగిస్తూ ఈ రోజే లేఖ పంపాలని సీఎస్‌ను సీఎం ఆదేశించారు. డీఆర్సీ సమావేశాల నిర్వహణపై ఇన్‌చార్జి మంత్రులకు, కలెక్టర్లకు మధ్య సమన్వయం ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రం లో ఎక్కడైనా పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకొస్తే, వారిని ప్రోత్సహించాలని, భూసమీకరణ కింద భూములు తీసుకుని, రైతులను పరిశ్రమల్లో భాగస్వాములను చేసే విషయాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ఇకపై అనధికార కట్టడాలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి శాటిలైట్ ఇమేజ్‌లను తీసుకుని ఎక్కడ అనధికార కట్టడాలు ఉన్నాయో గుర్తించి వెంటనే తొలగించాలని.. అక్రమనిర్మాణాల క్రమబద్ధీకరణపై చర్చ సందరరేగా సీఎం కోరారు.

## ఏపీలో గిరిజనులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు

ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ, మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ కీలక నిర?యం తీసుకుంది. 'దీపం-2' పథకం కింద ఇప్పటివరకు 5 కిలోల ఎల్‌పీజీ సిలిండర్లను వినియోగిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు, ఇకపై 14.2 కిలోల గ ృహ వినియోగ సిలిండర్లను అందించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ఈ నిర?యంతో పాటు, వారికి ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా అందించే ప్రయోజనం కూడా వర్తించనుంది. గురువారం జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం, వినియోగదారుల వ్యవహారాలు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజన ప్రాంతాల్లో పర్యటించినప్పుడు, తమకు కూడా 14.2 కిలోల సిలిండర్లతో పాటు మూడు ఉచిత సిలిండర్ల పథకాన్ని వర్తింపజేయాలని స్థానిక గిరిజనులు విజ్ఞప్తి చేశారని ఆయన గుర్తుచేశారు. వారి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, ఇచ్చిన మాట ప్రకారం ఈ నిర?యం తీసుకున్నారని మనోహర్ తెలిపారు.

**సమస్యకు పరిష్కారం, వేలాది కుటుంబాలకు ప్రయోజనం** గతంలో, కొండ ప్రాంతాల్లో రవాణా సౌలభ్యం కోసం 2017లో 5 కిలోల సిలిండర్లను ప్రవేశపెట్టారు. అయితే, ఈ చిన్న సిలిండర్లు వినియోగిస్తున్న కుటుంబాలకు, 14.2 కిలోల సిలిండర్ల లబ్ధిదారులతో సమానంగా సబ్సిడీ ప్రయోజనాలు అందలేదు. ఈ వ్యత్యాసాన్ని తొలగించి, గిరిజనులకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మార్పుకు శ్రీకారం చుట్టింది. ఈ నిర?యం ద్వారా రాష్ట్రంలోని 16 జిల్లాల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న సుమారు 23,912 గిరిజన కుటుంబాలు ప్రత్యక్షంగా ప్రయోజనం పొందనున్నాయి. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, ఏలూరు, నంద్యాల, శ్రీకాకుళం, తిరుపతి వంటి జిల్లాల్లోని లబ్ధిదారులు ఈ పథకం కిందకు వస్తారు. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వంపై ఏటా సుమారు రూ. 5.54 కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతుందని అంచనా వేశారు.

**పథకం నేపథ్యం, లక్ష్యాలు** గ్రామీణ, పట్టణ పేద మహిళలకు పొగ నుంచి విముక్తి కల్పించే లక్ష్యంతో 1999లో 'దీపం' పథకాన్ని ప్రారంభించారు. కట్టెల పొయ్యిపై ఆధారపడటాన్ని తగ్గించడం, వారి ఆరోగ్యాన్ని కాపాడటం, పర్యావరణ అనుకూల ఇంధనాన్ని ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. తాజా నిర?యంతో గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా, వారి ఆర్థిక భారాన్ని కూడా తగ్గించినట్లవుతుంది. ఈ పథకం అమలుకు సంబంధించి హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్), ఇండియన్ ఆయిల్ (ఐఓసీఎల్), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్) వంటి చమురు సంస్థలతో పాటు జిల్లా కలెక్టర్లకు, సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన ఏపీ కేబినెట్.

ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షత ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందరరేగా కేబినెట్ సహచరులు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను అభినందించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఇచ్చిన మాట ప్రకారం విజయవంతంగా డీఎస్సీ నిర్వహించారంటూ కేబినెట్ సహచరులు... మంత్రి నారా లోకేశ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. డీఎస్సీని ఆపేందుకు 72 కేసులు వేసినా, నారా లోకేశ్ దీటుగా నిలబడి ఎలాంటి అవాంతరాలు లేకుండా డీఎస్సీ ప్రక్రియను సజావుగా పూర్తి చేశారని కొనియాడారు. ఇక, పోలీసుల్లో కొందరు డీఎస్సీకి ఎంపికయ్యారని, దాంతో పోలీసు శాఖలో ఖాళీలు ఏర్పడతాయని మంత్రివర్గం అభిప్రాయపడింది. అయితే, పోలీసు శాఖలో ఖాళీలను సత్వరమే భర్తీ చేసేందుకు ఏవైనా న్యాయపరమైన చిక్కులు వచ్చినా, ఎదుర్కొందామని లోకేశ్ పేర్కొన్నారు. కాగా, ఇటీవలి డీఎస్సీలో దాదాపు 400 మంది వరకు పోలీసులు టీచర్లుగా ఎంపికైనట్టు తెలుస్తోంది.

## కవితపై తెలంగాణ జాగృతి నేత రాజారాం యాదవ్ తీవ్ర ఆగ్రహం

**మీరు చేసే పనులు చంద్రబాబు, రేవంత్ రెడ్డికి ఉపయోగపడుతున్నాయని వ్యాఖ్య**

**తెలంగాణను వ్యతిరేకించే శక్తులకు ఊతమిస్తున్నారని ఆగ్రహం**

**రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కల్పిస్తున్నారని విమర్శ**

**కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు తెలంగాణ కోసమే పనిచేస్తారన్న జాగృతి నేత ప్రశాంత్**




తెలంగాణ జాగ ృతి నాయకుడు రాజారాం యాదవ్ సంస్థ అధ్యక్షురాలు కవితపై సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ఆమె చేస్తున్న వ్యాఖ్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలకు లబ్ధి చేకూర్చే విధంగా ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. ఈ సందరరేగా రాజారాం యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ అస్తిత్వాన్ని వ్యతిరేకించే శక్తులకు ఆమె వ్యాఖ్యలు మద్దతుగా నిలుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలుగా ఆమె ప్రలోభాలకు గురై మాట్లాడుతున్నట్లుగా కనిపిస్తోందని, ఆ పరిస్థితి నుంచి బయటకు రావాలని సూచించారు. ఆమె మాట్లాడుతున్న మాటలను ఏ టీవీ ఛానల్స్, ఏ పత్రికలు చూపిస్తున్నాయో తెలుసుకోవాలని అన్నారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వారికి ఆమె వ్యాఖ్యలు ఊతమిస్తున్నాయని కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తమకు తెలంగాణ, కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు నాయకత్వం ముఖ్యమని స్పష్టం చేశారు.

**తెలంగాణ ద్రోహులకు ఆయుధమిస్తున్నాయి: జాగ ృతి నేత ప్రశాంత్** కవిత చేసిన వ్యాఖ్యలపై ఆ సంస్థకు చెందిన మరో నేత ప్రశాంత్ అసంత ృప్తి వ్యక్తం చేశారు. కవిత మాట్లాడుతున్న మాటలు తెలంగాణ ద్రోహులకు ఊతమిచ్చేలా ఉన్నాయని, ఈ విషయాన్ని ఆమె ఆలోచించుకోవాలని హితవు పలికారు. కేసీఆర్‌పై విమర్శలు చేసేవారికి ఆమె వ్యాఖ్యలు ఆయుధంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులు నిరంతరం తెలంగాణ అభివ ృద్ధి కోసం తపనతో పని చేస్తారని అన్నారు.

## జాతీయ ర్యాంకుల్లో ఆంధ్రా యూనివర్సిటీ సత్తా..

## అభినందించిన మంత్రి నారా లోకేశ్

ప్రతిష్ఠాత్మక ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఏటా ప్రకటించే నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకుల్లో ఏయూ అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాల (స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ) విభాగంలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ ఘనతతో రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల్లో అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది ఇదే విభాగంలో 7వ స్థానంలో ఉన్న ఆంధ్ర యూనివర్సిటీ, ఈసారి ఏకంగా మూడు స్థానాలు మెరుగుపరుచుకుని 4వ ర్యాంకును దక్కించుకోవడం విశేషం. కేవలం ఇదే కేటగిరీలో కాకుండా, ఇతర విభాగాల్లోనూ ఏయూ తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలతో కూడిన జాబితాలో గతేడాది 25వ స్థానంలో ఉండగా, ఈ సంవత్సరం 23వ స్థానానికి చేరుకుంది.

## గణేశ్ మహా నిమజ్జనం

## హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ ఆంక్షలు

నవరాత్రుల పాటు అంగరంగ వైభవంగా పూజలందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరే సమయం ఆసన్నమైంది. వినాయక చవితి ఉత్సవాల ముగింపు ఘట్టమైన గణేశ్ విగ్రహాల నిమజ్జనం సందరరేగా హైదరాబాద్ మహానగరంలో పోలీసులు సెప్టెంబరు 6, 7 తేదీల్లో భారీ ట్రాఫిక్ ఆంక్షలను ప్రకటించారు. దాదాపు 28 గంటల పాటు నగరంలోని కీలక మార్గాలలో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. శోభాయాత్ర ప్రశాంతంగా, సాఫీగా సాగేందుకు, అదే సమయంలో సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు నగర పోలీస్ యంత్రాంగం వెల్లడించింది. ఈ సమయంలో నగరవాసులు పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రధాన శోభాయాత్ర మార్గాలు ఇవే** ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా నగరం నలుమూలల నుంచి విగ్రహాలు హుస్సేన్ సాగర్, ఎన్టీఆర్ మార్గ్ వైపు తరలిరానున్నాయి. ఇందులో అత్యంత ప్రధానమైన బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర బాలాపూర్ నుంచి ప్రారంభమై చాంద్రాయణగుట్ట, చార్మినార్, అబిడ్స్, లిబర్టీ మీదుగా ట్యాంక్‌బండ్ వైపు సాగుతుంది. అదేవిధంగా, సికింద్రాబాద్ ప్రాంతం నుంచి వచ్చే విగ్రహాలు ప్యాట్నీ, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ మీదుగా ట్యాంక్‌బండ్‌కు చేరుకుంటాయి. టోలిచౌకీ, మెహిదీపట్నం, లక్డీకాపూల్ ప్రాంతాల నుంచి వచ్చే విగ్రహాలు ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తాయి. టప్పాచబుత్ర, ఆసిఫ్‌నగర్ నుంచి వచ్చే విగ్రహాలను ఎంజే మార్కెట్ వరకు మాత్రమే అనుమతిస్తారు. ఈ ప్రధాన మార్గాలన్నింటిలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నారు.

**ట్రాఫిక్ మళ్లింపులు, ప్రత్యామ్నాయాలు** నగరంలోని వివిధ జోన్లలో ట్రాఫిక్‌ను భారీగా మళ్లించనున్నారు. ముఖ్యంగా సౌత్ ఈస్ట్ జోన్‌లో కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్‌గూడ ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్‌ను ఇతర మార్గాల వైపు పంపిస్తారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, శివాజీ బ్రిడ్జ్, పుత్లిబౌలి, హిమాయత్‌నగర్, వైఎంసిఏ వంటి రద్దీ ప్రాంతాలలో కఠినమైన ఆంక్షలు ఉంటాయి. అదేవిధంగా, లిబర్టీ, అబిడ్స్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, బుద్ధభవన్ జంక్షన్లను పూర్తిగా మూసివేస్తారు. నార్త్ జోన్‌లో పాట్నీ, పారడైజ్, రాణిగంజ్ చౌరస్తాలలో ట్రాఫిక్‌ను దారి మళ్లిస్తారు. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే లేదా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మార్గాన్ని మాత్రమే ఉపయోగించాలని పోలీసులు సూచించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లాలనుకునే వారు బేగంపేట, పారడైజ్ మార్గాన్ని ఎంచుకోవడం సురక్షితం. అంతర్ రాష్ట్ర, జిల్లా బస్సులను చాదర్‌ఘాట్ వైపు మళ్లిస్తారు. ఆర్టీసీ బస్సులు సైతం రద్దీ సమయాల్లో మెహిదీపట్నం, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, నారాయణగూడ వరకు మాత్రమే వచ్చి వెళ్లనున్నాయి.

**భారీ వాహనాలపై నిషేధం, పార్కింగ్ సౌకర్యాలు** నిమజ్జనం సందరరేగా నగరాన్ని ట్రాఫిక్ రద్దీ నుంచి కాపాడేందుకు భారీ వాహనాలపై నిషేధం విధించారు. సెప్టెంబర్ 6వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సెప్టెంబర్ 7వ తేదీ రాత్రి 11 గంటల వరకు నగరంలోకి లారీల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ వాహనాలు కేవలం ఔటర్ రింగ్ రోడ్ మీదుగా మాత్రమే ప్రయాణించాల్సి ఉంటుంది. మరోవైపు, నిమజ్జనాన్ని వీక్షించేందుకు వచ్చే భక్తులు, ప్రజల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్‌కే భవన్, ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ స్టేషన్ వద్ద పార్కింగ్ చేసుకోవచ్చు. ప్రభుత్వం తరఫున కూడా పర్యావరణ హిత నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంకులు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను సిద్ధం చేశారు. ఏదైనా సహాయం లేదా సమాచారం కోసం ప్రజలు 040-27852482, 8712660600, 9010203626 నంబర్లను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.




## డ్రగ్స్ మాఫియాపై ఏపీ సర్కార్ యుద్ధం..

రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల మహమ్మారిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. స్మగ్లర్ల నెట్ వర్క్ పై ఉక్కుపాదం మోపడంతో పాటు, వారి ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మాదకద్రవ్యాల వినియోగం, సరఫరాను అరికట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలకు ఉపక్రమించింది. ఉండవల్లిలో గురువారం హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ భేటీలో మంత్రులు నారా లోకేశ్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఈగల్ బ ృందం సభ్యులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల కట్టడికి ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గంజాయి సాగును అరికట్టేందుకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఉపసంఘం సూచించింది. ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో సాగవుతున్న గంజాయిని గుర్తించేందుకు డ్రోన్లు, శాటిలైట్ చిత్రాలను ఉపయోగించాలని స్పష్టం చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా ఈ చిత్రాలను విశ్లేషించి, సాగు జరుగుతున్న ప్రాంతాలను కచ్చితంగా గుర్తించాలని ఆదేశించింది. అలాగే, పొరుగు రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని సరిహద్దుల్లో రవాణాను పూర్తిగా నిరోధించాలని పేర్కొంది. మాదకద్రవ్యాల నియంత్రణలో సమాచార విశ్లేషణ అత్యంత కీలకమని ఉపసంఘం అభిప్రాయపడింది. క్షేత్రస్థాయి సమాచారం, కేసుల పురోగతి, నిఘా వర్గాల నివేదికలు, డ్రోన్ చిత్రాల విశ్లేషణ వంటి అన్ని అంశాలను ఒకేచోట పర్యవేక్షించేందుకు ఆర్టీజీఎస్ ద్వారా ఒక ప్రత్యేక డ్యాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించింది. హాట్ స్పాట్లుగా గుర్తించిన ప్రాంతాల్లో ప్రజల నుంచి సమాచారం సేకరించి, కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. యువతను డ్రగ్స్ బారి నుంచి కాపాడేందుకు విద్యాసంస్థల్లో విస్త ృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఉపసంఘం ఆదేశించింది. ప్రతి నెలా ఒక శనివారం 'ఈగల్ క్లబ్స్' ద్వారా గంజాయి దుష్పరిణామాలపై విద్యార్థులకు వివరించాలని తెలిపింది. మరోవైపు, అమాయక గిరిజనులను గంజాయి సాగుకు పావులుగా వాడుకుంటున్నారని, ఐటీడీఏల ద్వారా వారికి అవగాహన కల్పించాలని సూచించింది. డ్రగ్స్ కు బానిసలైన వారిని బయటకు తీసుకువచ్చేందుకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డి-అడిక్షన్ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని, దీనికోసం స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించింది. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చూడాలని, చార్జిషీట్లను సకాలంలో దాఖలు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులకు దిశానిర్దేశం చేసింది.

## ఎరువుల దుకాణంపై రాళ్ల దాడి

అనంతరం షాపు యాజమానితో మాట్లాడి రైతులను క్యూలైన్‌లో నిలబెట్టి అందులో ఉన్న 180 బస్తాల యూరియాను రైతులకు అందించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో రైతులు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వెంటనే యూరియా ఇవ్వాలంటూ నినాదాలతో హోరెత్తించారు. ఒక దశలో క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించారు. దీంతో పోలీసులు, రైతులకు మధ్య తోపులాట జరిగింది. యూరియా పంపిణీ చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా గొల్లపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లిలో రాస్తారోకోలు నిర్వహించారు. గంటల కొద్దీ క్యూలో నిల్చున్నా యూరియా ఇవ్వడం లేదంటూ కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబర్‌పేటలో రైతులు వ్యవసాయ అధికారి మణిదీపికను దిగ్బంధించారు. భద్రాద్రి జిల్లా ఇల్లెందు వ్యవసాయ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో రైతులు ఆందోళనకు దిగారు. పది రోజులుగా తిరుగుతున్నా ఒక్క యూరియా బస్తా కూడా దొరకడంలేదంటూ మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఇల్లెందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై భారీ సంఖ్యలో రైతులు రాస్తారోకో నిర్వహించగా.. ఇద్దరు రైతులు పురుగు మందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా ధర్మారావుపేటలో వందలాది మంది రైతులు పంపిణీ కేంద్రానికి ఎగబడడంతో తోపులాట జరిగి.. పలువురు మహిళా రైతులు స్ప ృహ తప్పి పడిపోయారు.

**యూరియా పంపిణీకి సిరా గుర్తు !** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం తీలేర్ సింగిల్‌విండో వద్ద యూరియా కోసం రైతులు భారీ సంఖ్యలో పోటెత్తడంతో అధికారులు.. ఎన్నికల మాదిరిగా రైతుల వేళ్లకు సిరా గుర్తు వేసి.. టోకెట్లు ఇచ్చారు. అనంతరం వరుసగా యూరియా పంపిణీ చేశారు. గంటల కొద్దీ క్యూలో నిలబడిన స్ప ృహ తప్పి పడిపోయిన తీలేర్‌కు చెందిన రైతు మణెమ్మను ఆస్పత్రికి తరలించిన అనంతరం.. అధికారులు ఈ విధానాన్ని అమలు చేశారు.

**600 బస్తాల యూరియాతో లారీని పట్టుకున్న పోలీసులు** దొడ్డిదారిన 600 బస్తాల యూరియాను తరలిస్తున్న లారీని వికారాబాద్ జిల్లా పరిగిలో పోలీసులు పట్టుకుని పోలీసస్టేషన్‌కు తరలించారు. మాదారంలోని పవన్‌ప్లైవుడ్ కంపెనీకి సంబంధించినదని, అయితే అది పరిశ్రమలకు ఉపయోగించే యూరియా అని కంపెనీ యాజమాన్యం చెప్పడంతో వ్యవసాయాధికారులకు లేఖ రాశామని పోలీసులు తెలిపారు.

## మోహిత్‌పై ప్రశ్నల వర్షం

మద్యం స్కామ్‌లో నిందితుడు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నివాసంలో 'సిట్' అధికారులు విస్తృతంగా సోదాలు జరిపారు. అధికారులు రెండు బ ృందాలుగా విడిపోయారు. ఒక బ ృందం ఇంట్లో తనిఖీలు చేపట్టగా... మరో బ ృందం చెవిరెడ్డి తనయుడు మోహిత్ రెడ్డిని విచారించింది. కేవీఎస్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కార్యకలాపాలపై లోతుగా ప్రశ్నించినట్లు సమాచారం. అధికారులు రెండు కంప్యూటర్ హార్డ్ డిస్కులు, సీసీ కెమెరాల హార్డ్ డిస్కులు, పలు రికార్డులు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసానికి బుధవారం మధ్యాహ్నమే 'సిట్' చేరుకోగా ఇంటికి తాళం వేసి ఉంది. చెవిరెడ్డి సతీమణి లక్ష్మి, తనయుడు మోహిత్‌రెడ్డి గురువారం హైదరాబాద్ నుంచి వచ్చారు. తిరుపతి రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కరీముల్లా షరీఫ్ ఆధ్వర్యంలో 15 మందితో కూడిన సిట్, విజిలెన్స్ అధికారులు చెవిరెడ్డి ఇంటికి చేరుకున్నారు. గురువారం రాత్రి కూడా ఈ విచారణ కొనసాగింది.

**సుదీర్ఘ విచారణ** బుధవారం చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్‌లలో చేపట్టిన తనిఖీల ఆధారంగా అధికారులు ప్రశ్నావళి సిద్ధం చేసుకున్నారు. మోహిత్ రెడ్డిని సుదీరంగా ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్ కేసులో ఆయన 39వ నిందితుడు. ఆయన రూ.600 కోట్లకుపైగా విలువైన రియల్ ఎస్టేట్ లావాదేవీలు సాగించినట్టు గుర్తించిన సిట్ అధికారులు... ఆ వివరాలు అడిగారు. మోహిత్‌రెడ్డి, విజయానందరెడ్డి ఉమ్మడిగా చేస్తున్న వ్యాపారాలపై ఆరా తీశారు. కల్యాణ వెంకటేశ్వర స్వామి (కేవీఎస్) ఇన్‌ఫ్రా, సీఎంఆర్ ప్రాజెక్ట్స్, మ్యాచ్ కార్న్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, క్యాంప్ మ్యాన్ పవర్ సర్వీసెస్, చెవిరెడ్డి, మునిరెడ్డి, రోశమ్మ గార్డెన్స్ ప్రైవేట్ లిమిటెడ్, బీమ్ స్పేసెస్ ఎల్ఎల్‌పీ తదితర సంస్థల్లో ఎవరెవరికి భాగస్వామ్యం ఉందని అడిగినట్టు తెలిసింది. పెట్టుబడులు ఎలా వచ్చాయి? వాటికి ఆధారాలేమిటి? జీఎస్టీ చెల్లిస్తున్నారా? ఆడిట్ రిపోర్టులు ఉన్నాయా? ఆయా కంపెనీల టర్నోవర్ తదితర ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. రిపోర్టుల కోసం ఆడిటర్‌ను పిలిపించాలని కోరగా... ఆడిటర్ సెలవులో ఉన్నట్లు మోహిత్ సమాధానమిచ్చినట్లు సమాచారం. ఇక... మోహిత్, విజయానంద్‌రెడ్డి పేరిట తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్‌లలో ఉన్న పలు కంపెనీలకు రిజిస్ట్రేషన్లే లేవని గుర్తించినట్టు తెలిసింది. చెవిరెడ్డి కుటుంబానికి సంబంధించిన సంస్థలు, వ్యక్తిగత డ్రైవర్లు, మేనేజర్లు, పీఆర్వోలు, గన్‌మెన్ సహా సిబ్బంది అందరి వివరాలను సిట్ సేకరించినట్టు తెలిసింది.

## బాబు రాజకీయ అరాచకవాది

యూరియా కొరతపై జరుగుతున్న ఫేక్ ప్రచారాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో వైసీపీ నేతలు అసహనంతో రగిలిపోతున్నారు. సర్కారు, సీఎం చంద్రబాబుపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. గురువారం మీడియా సమావేశం పెట్టి మరీ వైసీపీ ముఖ్యనేత సజ్జల రామక ృష్ణా?రెడ్డి నోరు పారేసుకున్నారు. 'తలకుమాసినోడు..పనికిమాలినోడు..' అంటూ మంత్రి లోకేశ్‌పై తిట్ల దండకం అందుకున్నారు. కేసులు పెడుతున్న అధికారులకు మూడేళ్ల తర్వాత మ్యూజిక్ మొదలవుతుందంటూ ఏకంగా బెదిరింపులకు దిగారు. ఫేక్ ప్రచారం చేస్తున్న వైసీపీ నేతలను బుధవారం మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు హెచ్చరించిన విషయం తెలిసిందే. అలాగే, లిక్కర్ స్కామ్ కేసులో సజ్జల కుమారుడు భార్గవరెడ్డి పేరు తాజాగా తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో తాడేపల్లి ప్యాలెస్ ప్రాంగణంలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో 'ఎంపిక' చేసిన మీడియా సమక్షంలో చంద్రబాబుపై సజ్జల రెచ్చిపోయారు. "చంద్రబాబు అరాచకవాది. బెదిరింపులకు దిగుతున్నారు. యూరియా కొరతపై మాట్లాడిన రైతులందరినీ వైసీపీ నేతలుగా చిత్రీకరిస్తున్నారు. జైలుకు పంపుతానంటూ పబ్లిక్‌గా బెదిరిస్తున్నారు. చంద్రబాబే క ృత్రిమ కొరత స ృష్టించారు. బ్లాక్‌మార్కెట్‌కు తరలించి వందల కోట్లు దోచుకుంటున్నారు." అంటూ విమర్శించారు. డీఫాక్టో సీఎంగా వ్యవహరిస్తూ.. కమీషన్లపై లోకేశ్ ద ృష్టిపెట్టారని విమర్శించారు. లిక్కర్ స్కామ్ జరగనేలేదని సజ్జల క్లీన్‌చిట్ ఇచ్చేశారు. తన కుమారుడు సజ్జల భార్గవరెడ్డి కంపెనీ పెట్టినా .. లావాదేవీలు జరపలేదన్నారు. ఆ కంపెనీకి అసలు బ్యాంకు అకౌంటే లేదన్నారు. లిక్కర్ సిట్ .. ప్రభుత్వ సానుకూల మీడియా సంస్థల బ్యూరోలా పనిచేస్తూ ...రోజూ ప్ర?ధాన శీర్షికలకు వార్తలు అందిస్తోందని విమర్శించారు.

# కర్నూలులో శాంతియుతంగా సాగిన గణేశ్ నిమజ్జనం






**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గణేశ్ నిమజ్జనోత్సవం సందర్భంగా కర్నూలులో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా (ఐఏఎస్) మరియు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ (ఐపీఎస్) పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పట్టణంలో గణేశ్ శోభాయాత్రను క్షుణ?ంగా పరిశీలించిన తర్వాత, నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా పూర్తయ్యేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ప్రత్యేక పూజలు మరియు పర్యవేక్షణ** నిమజ్జన కార్యక్రమానికి ముందు, కలెక్టర్ రంజిత్ భాషా మరియు ఎస్పీ విక్రాంత్ పాటిల్ రాంబొట్ల దేవాలయంలోని గణేశ్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా వారితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. అనంతరం, పాతబస్తీలోని గణేశ్ శోభాయాత్రను వారు కాలినడకన పర్యటించి, భద్రతా చర్యలను సమీక్షించారు.

**అధికారులకు సూచనలు** ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీస్ అధికారులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. వినాయక నిమజ్జనం పూర్తయ్యే వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిమజ్జన ఘట్టం ప్రశాంత వాతావరణంలో ముగిసేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్, ఎస్పీలతో పాటు సీఐలు తేజోమూర్తి, రామయ్య నాయుడు, మన్సురుద్దీన్, మరియు స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు వేణుగోపాల రాజు, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.


# పోలీస్ సింహం చదలవాడ ఉమేశ్చంద్ర.



**నేడు ఉమేష్ చంద్ర ఐపిఎస్ 26వ వర్ధంతి.**

**ఉమేష్ చంద్ర ఐపిఎస్ ప్రత్యేక కథనం.**

**కర్నూలు జిల్లా ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 4** చదలవాడ ఉమేష్ చంద్ర ఐపీఎస్ ఈ పేరు చెబితే ఈ తరానికి తెలిసింది ఒక్కటే. అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్ మధ్య ఉండే ఉమేశ్ చంద్ర విగ్రహం. ఆ పోలీసు అధికారి విగ్రహం ఇప్పుడు ది గ్రేట్ హైదరాబాద్‌లో అతి పెద్ద ల్యాండ్ మార్క్. ఆ ల్యాండ్ మార్క్ మీదుగా లక్షలాది మంది ప్రయాణిస్తూ ఉంటారు. ఆ ల్యాండ్ మార్క్‌నే తమ అడ్రస్‌గా చెప్పుకుంటారు. ఇప్పుడిలా ల్యాండ్ మార్క్‌గా చెప్పుకుంటున్న ఉమేశ్ చంద్ర ఒకప్పుడు అసాంఘిక శక్తుల గుండెల్లో ల్యాండ్‌మైన్. అవును ఈ తరానికి ఉమేశ్ చంద్ర గురించి తెలిసింది తక్కువే. ఆయన గురించి చెప్పమంటే పోలీసు వ్యవస్థ లో సీనియర్ ఆఫీసర్లు కథలు కథలుగా చెబుతుంటారు. ఉమేశ్ చంద్ర అనుభవం ఈతరం పోలీస్ అధికారులకు పాఠాలు. ఉమేశ్ చంద్ర జీవితం కాబోయే పోలీసులకు పాఠ్యాంశం. అసలు ఎవరా ఉమేశ్ చంద్ర ఆయన గురించి ఇప్పుడు ఎందుకు చెప్పుకోవాలి ఆయన పోలీసు వ్యవస్థకు చేసిన సేవలేంటీ ఆయన జీవితం అలా ముగియడానికి కారణమేంటీ ఉమేశ్ చంద్ర జయంతి సందరరేగా ప్రత్యేక కథనం. ఉమేశ్ చంద్ర 1966 మార్చి19న వేణుగోపాలరావు, నయనతార దంపతులకు గుంటూరుల జిల్లా పెదపూడి గ్రామంలో జన్మించారు. తన తండ్రి సాధారణ ఉద్యోగి హైదరాబాదులోని ఆల్విన్ సంస్థలో పనిచేసేవారు. ఉమేష్ చంద్ర భార్య నాగరాణి ఈమె ప్రస్తుతం ఐఏఎస్ అధికారి జూలై నెల 1వ తేదీ 2024న పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ గా నియమితులయ్యారు. మహేష్ చంద్ర బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో విద్యాభ్యాసం, నిజాం కాలేజీలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ చదివారు. మ్యాథ్స్, ఎకనమిక్స్‌లో యూనివర్సిటీ టాపర్‌గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. సివిల్స్ రాసి ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. ముస్సోరీలో, హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ తర్వాత వరంగల్ రూరల్ ఏఎస్పీగా తొలి పోస్టింగ్ వచ్చింది. 1991-92 మధ్య వరంగల్‌లో పనిచేశారు. అప్పుడు తెలంగాణలో నక్సలిజం ప్రభావం ఎక్కువ. యువత నక్సలిజంవైపు ఆకర్షితులవుతున్నట్టు ఉమేశ్ చంద్రకు అర్థమైంది. నక్సలిజాన్ని అంతం చేసేందుకు “జన జాగ ృతి” కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐపీఎస్‌గా విధులలో అడుగుపెట్టిన తొలి రోజుల్లోనే ఏకంగా నక్సలైట్లకు శత ృవయ్యారు. 1992 అక్టోబర్‌లో పులివెందుల ఏఎస్పీగా బదిలీ అయ్యారు. కడప జిల్లాలో విధులు నిర్వర్తించడమంటే రోజూ ఫ్యాక్షనిజంతో యుద్ధం చేయడమే.వరంగల్‌లో నక్సలైట్లకు చుక్కలు చూపించిన ఉమేశ్ చంద్ర అటు కడపలో కూని కోరులను వదల్లేదు. అక్కడ పనిచేసింది కొంత కాలమే అయినా కూని కోరుల గుండెల్లో నిద్రపోయారు. అప్పుడే యువ ఐపీఎస్ ఉమేశ్ చంద్ర పేరు డిపార్ట్‌మెంట్‌లో మార్మోగింది. ఛోటా మోటా రౌడీల నుంచి బడా బడా కూని కోరులు వరకు ఉమేశ్ చంద్ర పేరు వింటే హడలిపోయారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైఎస్ రాజారెడ్డిని అరెస్ట్ చేయడం అప్పట్లో సంచలనం స ృష్టించింది. కడపలో పనిచేసిన సమయంలో ఇలాంటి ఉదాహరణలెన్నో. ఆ దూకుడే ఆయనకు”కడప పులి” అని పేరు తీసుకొచ్చింది. పులివెందులలో ఫ్యాక్షనిస్టుల గుండెల్లో నిద్రపోయిన ఉమేశ్ చంద్ర ఆ తర్వాత మళ్లీ వరంగల్ ఓఎస్డీగా బదిలీ అయ్యారు. అంతకుముందే నక్సలైట్లపై విరుచుకుపడ్డ ఉమేశ్ చంద్ర ఈసారి దూకుడు మరింత పెంచారు. ఇప్పుడు పోలీస్ వ్యవస్థ జపిస్తున్న”ఫ్రెండ్లీ పోలీసింగ్” మంత్రాన్ని అప్పుడే అమలు చేశారు ఉమేశ్ చంద్ర. ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటికి పరిష్కారాలు సూచించేవారు. అయితే అంతకుముందు సమస్యలతో నక్సలైట్లను కలిసే అలవాటున్న జనం మెల్ల మెల్లగా పోలీసులకు దగ్గరయ్యారు. దీంతో నక్సలైట్ల చుట్టూ ఉచ్చు బిగిసింది. చాలామంది నక్సలైట్లు జైలుపాలయ్యారు. ఇప్పుడంటే టెక్నాలజీ పెరిగిపోయింది. డిపార్ట్‌మెంట్ కూడా టెక్నాలజీ సాయంతో అసాంఘిక శక్తుల ఆటకట్టిస్తోంది. కానీ ఉమేశ్ చంద్ర పనిచేసిన కాలంలో టెక్నాలజీ పెద్దగా లేదు. అయినా ఆ సమయంలో తను ఏర్పాటు చేసిన నెట్‌వర్క్ నక్సలైట్లను ఉక్కిరిబిక్కిరి చేసింది. వరంగల్ ఓఎస్డీ తర్వాత తర్వాత ఉమేశ్ చంద్ర మరోసారి కడపకు బదిలీ అయ్యారు. ఈసారి జిల్లా ఎస్పీ హెూదాలో వెళ్లారు. ఏఎస్పీగా ఉన్నప్పుడే ఫ్యాక్షనిస్టులకు నిద్రలేకుండా చేసిన ఉమేశ్ చంద్ర ఎస్పీగా వెళ్లి అంతే కఠినంగా ఉన్నారు. రెండేళ్లు కడపలో ఎస్పీగా పనిచేసి 1997లో కరీంనగర్ జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయన బదిలీ ఆపాలంటూ జనం ధర్నాలు కూడా చేశారు. కారణం ఉమేశ్ చంద్ర పోలీస్ అధికారిగా ఉన్నప్పుడే అక్కడి జనం స్వేఛ్ఛ అంటే ఏంటో చూడగలగడమే. ఫ్యాక్షనిస్టులకు వ్యతిరేకంగా, నిఠర్భయంగా ఫిర్యాదులు చేయగలిగారు ప్రజలు. అందుకే ఆయన బదిలీ అవుతున్నారంటే తట్టుకోలేక పోయారు. అక్కడ్నుంచి ఉమేశ్ చంద్ర బదిలీ అయిన కరీంనగర్ కూడా నక్సల్ ప్రభావిత ప్రాంతమే. అక్కడా ఉమేశ్ చంద్ర విధుల్లో సఫలమయ్యారు. ఏడాదిపాటు కరీంనగర్ ఎస్పీగా పనిచేసిన తర్వాత డిప్యూటీ ఐ.జీ గా ప్రమోషన్ వచ్చింది.4 సెప్టెంబర్, 1999 పోలీస్ వ్యవస్థ మాత్రమే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు మర్చిపోలేని రోజు. హైదరాబాద్ ఎస్సార్‌నగర్ ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఐపీఎస్ ఉమేశ్ చంద్రను నలుగురు నక్సలైట్లు దారుణంగా కాల్చారు. ఓవైపు బుల్లెట్ల గాయాలు విలవిల్లాడేలా చేస్తున్నా ఉమేశ్ చంద్ర మాత్రం తన విధిని మరవలేదు. గాయాలతోనే కారులోంచి దిగి నక్సలైట్లను తరిమారు. కానీ ఉమేశ్ చంద్ర చేతిలో గన్ లేకపోవడంతో ఎదురు తిరగ లేక పోయారు. నక్సలైట్లు మళ్లీ కాల్పులు జరపడంతో ఉమేశ్ చంద్ర అక్కడే చనిపోయారు. ఉమేశ్ చంద్రతో పాటు ఆయన గన్‌మ్యాన్, డ్రైవర్ కూడా ప్రాణాలొదిలారు. పట్టపగలు హైదరాబాద్ మహానగరంలో నడిరోడ్డుపై ఓ ఐపీఎస్ ఆఫీసర్‌ని నక్సలైట్లు కాల్చిచంపిన ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం స ృష్టించింది. ఉమేశ్ చంద్ర కన్నుమూసిన ఎస్సార్‌నగర్ చౌరస్తాలోనే 2000 సెప్టెంబర్ 4న ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఏ నక్సలిజాన్నైతే ఉమేశ్ చంద్ర రూపుమాపాలనుకున్నారో ఆ నక్సలైట్లే ఆయన్ను బలితీసుకోవడం పోలీసు వ్యవస్థకు పెద్ద దెబ్బ. కానీ ఆయన చేసిన త్యాగం పోలీస్ వ్యవస్థ చరిత్రలో ఓ అధ్యాయం. అందుకే ఉమేశ్ చంద్ర చనిపోయి ఏళ్లు గడచినా ఆయన త్యాగాన్ని ఇప్పటికీ పోలీసు వ్యవస్థ గుర్తుచేస్తూ ఉంటుంది. తెలంగాణలో నక్సలిజమైనా, రాయలసీమలో ఫ్యాక్షనిజం, రౌడీయిజం అయినా ఉమేశ్ చంద్ర డీల్ చేసిన తీరు ఈ తరం పోలీసులకు పాఠ్యాంశాలే. కనిపించని నాలుగో సింహం పోలీస్ లాంటి డైలాగులు ఖాకీ చొక్కా హీరోయిజాన్ని సినిమా తెర పండించిన సీన్లు చాలానే చూశాం కానీ ఉమేశ్ చంద్ర కెరీర్‌లో అలాంటి ఉదాహరణలెన్నో ఉన్నాయంటూ ఇప్పటికీ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ పోలీస్ ఆఫీసర్లు కథలుకథలుగా చెబుతుంటారు. యువ పోలీసులకు పాఠాలుగా బోధిస్తుంటారు. అంత కఠినమైన పోలీస్ అధికారి కాబట్టే ఉమేశ్ చంద్ర అంటే అభిమానించేవారి సంఖ్య పెరిగిపోయింది. ఆ అభిమానం ఎంతవరకు వెళ్లిందంటే ఉమేశ్ చంద్రను కీర్తిస్తూ ఏకంగా పాటలు రాశారు పాడారు అదీ అభిమానమంటే.విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధత, అంకితభావం లాంటి పదాలకు పర్యాయ పదం ఉమేశ్ చంద్ర అని కీర్తిస్తుంటారు. సినిమాల్లో పోలీస్ పాత్రలో కనిపించే హీరోయిజం ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకునేలా చేస్తుంటాయి కానీ అవి కేవలం సినిమాల కోసం రాసుకున్న సీన్లు. అలాంటివి నిజజీవితంలో చూడాలంటే ఉమేశ్ చంద్రలాంటి ఐపీఎస్‌ల జీవిత చరిత్రలు తెలుసుకోవాలి. ఉమేశ్ చంద్ర అంటే అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్ మధ్య ల్యాండ్ మార్క్ కాదు. అసాంఘిక శక్తుల గుండెల్లో ల్యాండ్‌మైన్. జోహార్ ఉమేష్ చంద్ర ఐపిఎస్.





## బండి ఆత్మకూరు మండలానికి 196 టన్నుల యూరియా

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 4** జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండలానికి 196 టన్నుల యూరియా కేటాయించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ గురువారం తెలిపారు. మండలంలోని ఎనిమిది రైతు సేవా కేంద్రాలకు 20 టన్నుల చొప్పున 160 టన్నుల యూరియా రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు అలాగే మండలంలోని పార్లపల్లి గ్రామంలోని ప్రశాంతి ఫర్టిలైజర్స్, వాసుమిత్ర ఫర్టిలైజర్స్, స్థానిక ఓంకారేశ్వర ఫర్టిలైజర్స్, సంత జుటూరు ఓంకారేశ్వర ఫర్టిలైజర్స్, ఒక కిందికి ఆరు టన్నుల యూరియా సంత జుటూరు ఆంజనేయ ఏజెన్సీ వారికి 12 టన్నులు యూరియా, మొత్తంగా ప్రైవేట్ దుకాణాలకు 36 టన్నుల యూరియా ఉన్నతాధికారులు కేటాయించారని ఏఓ తెలిపారు. బండి ఆత్మకూరు మండలానికి ఈ దఫాలో కేటాయించిన 196 యూరియా వ్యవసాయ, రెవెన్యూ మరియు పోలీస్ శాఖ వారి సమక్షంలో మాత్రమే పంపిణీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఏవో తెలిపారు. కావున రైతుల ఆందోళన పడకుండా అవసరం మేరకు యూరియాని స్థానిక రైతు సేవ కేంద్రం వద్ద యూరియాను పొందాలని రైతులను ఏవో కోరారు



**జిల్లాకు 9300 టన్నుల యూరియా** నంద్యాల జిల్లాకు నాలుగో తేదీ నుంచి వరుసగా పది రోజుల పరిధిలో యూరియా ఎరువులు 9300 టన్నులు వస్తుందని ఈ ప్రకారంగా మార్కెట్ కి 6120 టన్నులు ప్రైవేట్ డీలర్ కు మూడు వేల 180 టన్నులు మొత్తం నంద్యాల జిల్లాకు 9300 టన్నులు రేపటి నుంచి సెప్టెంబర్ 13వ తేదీ లోపల యూరియా వస్తుంది. కావున రైతు సోదరులు అందరు ఆందోళన చెందవద్దని సకాలంలోనే మనకు రావాల్సిన యూరియా మొత్తం రైతు సేవ కేంద్రం ద్వారా సొసైటీల ద్వారా రైతులకు అందుతుందని తెలిపారు.

**నకలు లేదా కవులు గుర్తింపు కార్డు తప్పనిసరి** మండలానికి సరిపడా యూరియా అందుబాటులో ఉంటుంది కనుక రైతులు పట్టాదారు పాసుబుక్కు ఆధార్ పాసుబుక్కుతో సంబంధిత రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లాలని కౌలు రైతులు విఆర్ఓ వద్ద కవులు గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని లేదా కవులు తీసుకున్న పొలం పాసుబుక్కు కాపీని సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందికి చూపాలని ఏవో సూచించారు.

## గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను ఎమ్మెల్యే పదవి నుండి బర్తరాఫ్ చేయాలి.

### రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల డిమాండ్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక సాయిబాబా నగర్ వద్ద నందు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు వ్యతిరేకంగా సంఘాలు నిరసన చేశారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లి గ్రామంలో సోలార్ పరిశ్రమకు సేకరించిన భూముల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పర్యటన చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ప్రభాకర్ రెడ్డి కి ఫోన్ చేసి నోటికి వచ్చినట్లు మాట్లాడిన గుమ్మనూరు జయరామును ఎమ్మెల్యే పదవి నుంచి బర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# రైతు కళ్ళల్లో కన్నీరు

**రైతుల పట్ల నిర్లక్ష్యం చూపిస్తున్న ప్రభుత్వం. - రైతులకు సకాలంలో యూరియా అందించాలి. - రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. - డీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.**



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 4** ఈరోజు ఆదోని మార్కెట్ కమిటీ లో రైతుల సమక్షంలో రైతులకు వేరే అందించాలి అలాగే గిట్టుబాటు ధర కల్పించాలని డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ రైతులు ఈరన్న సిద్ధ లింగ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో మండల కేంద్రాల్లో రైతులకు యూరియా అందడం లేదు. ఎంతోమంది రైతులు యూరియా కోసం షాపుల దగ్గర గంటల తరబడి వేచి చూస్తున్న పరిస్థితి ఏర్పడింది రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులకు యూరియా ఇవ్వాలని ప్రత్యేకంగా రైతుల పక్షాన మాట్లాడడం జరిగింది. ఈ దేశానికి వెన్నుముక అయినటువంటి రైతన్నకు రాష్ట్రంలో కష్టాలు వస్తున్నా కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం చూపించడం సరైనది కాదు. ఆదోని సెకండ్ ముంబై గా పేరు పొందింది అటువంటి ఆదోనిలోనే ఇవాళ రైతులకు గిట్టుబాటు ధర లేక రైతులు కంటతడి పెడుతున్న పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి రైతులను ఆదుకోవాలి అలాగే రైతులకు యూరియా అందించాలి రైతులకు ఏ కష్టం రాకుండా చూడాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాను పత్రికా విలేకరుల సమావేశం లో రైతులు ఈరన్న సిద్ధ లింగ వర్మ మల్లప్ప మరియు డీఎస్ఎఫ్ నాయకులు నరసింహులు మురళి అరవింద్ హరి నరసింహులు తదితరులు కలవడం జరిగింది.

# ఉపాధి హామీ కూలీలకు వేతనాలు వెంటనే ఇవ్వాలి

**ఉపాధి హామీ పనికి వెళ్లిన వేతనాలు ఇంతవరకు జమ కాలేదు.**

**ఉపాధి హామీ పనికి వెళ్లడం కంటే రోడ్లో అడుక్కోవడం మంచిది.**

**వైఎస్ఆర్ పార్టీ ఆర్టిఐ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కొట్టాల రాజు.**



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 4** ఆలూరు మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని వైఎస్ఆర్ పార్టీ సమాచార చట్టం విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కొట్టాల రాజు డిమాండ్ చేశారు. ఈ మెరుకు వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పని చేసే దాదాపుగా నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు డబ్బులు రాకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు మే నెలలో మూడు వారాలు పనిచేసిన డబ్బులు ఇప్పటివరకు రాకపోతే ఉపాధి హామీ పనికి వెళ్లడం కంటే రోడ్లో అడుక్కోవడం మంచిది అని కొందురు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే పెండింగ్లో ఉన్న బిల్లులను ఉపాధి కూలీల అకౌంట్లో జమ చేయాలని వేడుకుంటున్నారు.పని చేయించుకొని నెలలు నెలలు డబ్బులు జమ కాకపోతే మేం ఎలా బ్రతకాలని ఆవేద వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న టీచర్లపై పల్లె వెలుగు దినపత్రికలో కథనం వచ్చే వరకు నాకు తెలియదు .

**డిప్యూటీ డిఇఓ తో విచారించి టీచర్లపై చర్యలు తీసుకుంటాం.**

**డీఈవో జనార్ధన్ రెడ్డి.**



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినిల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న టీచర్లపై పల్లె వెలుగులో కథనం వచ్చేవరకు నాకు తెలియదని, పల్లె వెలుగు దినపత్రికలో వచ్చిన కథనము పై డిప్యూటీ డిఇఓ తో విచారించి టీచర్లపై చర్యలు తీసుకుంటామని డి ఈ ఓ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందరరేగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థినిల మనస్తత్వం చాలా సున్నితంగా ఉంటుందని విద్యార్థినుల పట్ల అలా దురుసుగా టీచర్లు ప్రవర్తించడం సబబు కాదని, విద్యార్థినిలు అల్లర్లు చేస్తూ, సరియైన సమయానికి క్లాస్ రూమ్ కు హాజరు కాకపోతే విద్యార్థినిల తల్లిదండ్రుల ద ృష్టికి తీసుకువెళ్లాలని, విద్యార్థినులకు మందలించి కొట్టే హక్కు కూడా టీచర్లకు లేదని అన్నారు. పాఠశాలలోని ప్రధానోపాధ్యాయురాలుతో మాట్లాడి విషయం తెలుసుకుంటానని, పాఠశాలలో ఇటువంటి సమస్య విద్యార్థినుల పట్ల టీచర్లు అమానుషంగా ప్రవర్తిస్తే టీచర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఈవో జనార్ధన్ రెడ్డి తెలిపారు.

## నంద్యాల జిల్లా డిటిఓ గా జివి.శివారెడ్డి.

**జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిటిఓ.**



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా, జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జివి శివారెడ్డి గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం..

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చేదిద్దే దేవుళ్ళు గురువులు..

**మహానంది, పల్లె వెలుగు** సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమైంది. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేవారు గురువులు. విద్యార్థుల విజయాన్ని తమదిగా భావించి ఆనందపడే ఉపాధ్యాయుల గురించి ఎంత చెప్పినా తక్కువే. విద్యను చాలా కాలంగా ఏ ప్రగతిశీల సమాజానికైనా మూలస్తంభంగా భావిస్తారు. విద్యా రంగంలో, ఉపాధ్యాయులు జ్ఞానం, నైపుణ్యాలను అందించడంలో మాత్రమే కాకుండా, యువతరం యొక్క విలువలు, ద ృక్పథాలు, ఆకాంక్షలను రూపొందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తారు.జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు, సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు మరెవరో కాదు మనందరికీ విద్యాబుద్ధులు నేర్పే గురువు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు. ఇంతటి ఉన్నతమైన ఉపాధ్యాయ వ ృత్తికి వన్నె తెచ్చి గురువు జాతి గౌరవాన్ని లోకానికి చాటి చెప్పిన మన దేశ రెండవ రాష్ట్రపతి, మేధావి, విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష? జయంతిని ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించింది. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన గురువులను గౌరవించుకునే అవకాశాన్ని కల్పించింది. ఉపాధ్యాయుల దినోత్సవం గురువుల గొప్పదనం. అక్షరాలు దిద్దించి, విద్యకు పునాది వేసి, ఉన్నత చదువుల్లో ప్రతిభకు మెరుగులు దిద్ది, ప్రతిభను గుర్తించి సారాన్ని రంగరించి ప్రతి వ్యక్తి జీవితాన్ని తీర్చిదిద్దేది గురువే. అందుకే గురువును స ృష్టి, స్థితి, లయకారకులైన త్రిమూర్తులతో పోల్చారు. అక్షరాల ద్వారా పునాది వేసి మెలకువలు నేర్పించడంలో గోడగా మారి జీవిత పాఠాల్ని అవపోషణ పట్టించడం ద్వారా వ్యక్తిత్వ నిర్మాణాన్ని పూర్తిచేసే గురుదేవులు ఎందరో ఉపాధ్యాయ దినోత్సవం సందరరేగా ప్రతి వ్యక్తి తన జీవితాన్ని అవలోకించుకుంటే తన భవిత నిర్మాణంలో తోడ్పాటునందించిన గురుదేవులు ఎందరో కళ్ళ ముందు సాక్షాత్కరిస్తారు. అలా భావితరాల్ని తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు, ఆధ్యాపకులు ఆచార్యులను గుర్తు చేసుకోవలసిన తరుణమిది.

**విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం.. కరెస్పాండెడ్ మల్లెల శ్రీను..** ఉపాధ్యాయుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని గాజులపల్లె శివరామక ృష? పాఠశాల కరస్పాండెంట్ మల్లెల శ్రీను పేర్కొన్నారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని శివరామక ృష? పాఠశాలలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక ృష?న్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్ర తరగతి గదికే పరిమితం కాకుండా విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి దోహదపడాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతికి మెట్లు అని, విద్యార్థులు ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులుగా మంచి గుర్తింపు పొందుతారూ అన్నారు.విద్యావేత్త గా, ఉపాధ్యాయునిగా,





పరిపాలన దక్షుడిగా విశేష సేవలు అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ నేటి ఉపాధ్యాయులకు ఆదర్శనీయులని, తల్లిదండ్రులు, గురువులకే సమాజంలో సముచిత స్థానం ఉందని, ఉత్తమ గురువుల వద్ద శిక్షణ పొందిన శిష్యులు ఉన్నత శిఖరాలకు అవరోదిస్తారన్నారు. తన వద్ద చదువుకున్న వందల మంది విద్యార్థులు జీవితాల్లో స్థిరపడి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉండడం తనకు ఎంతో గర్వకారణం అని, అదే తనకు మకుటమని ఆనందం వ్యక్తం చేశారు. కరస్పాండెంట్ మల్లెల శీను విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక సేవ, విజ్ఞాన నైపుణ్యాలు, వివిధ కళలు, క్రీడల్లో నైపుణ్యవంతులగా తీర్చిదిద్దేందుకు ఎంతగానో క ృషి చేశారు.

## దివ్యాంగులకు అండగా నిలుస్తాం: తెలుగుదేశం యువనేత ఎన్.ఎం.డి. ఫిరోజ్.

**ఎన్.ఎమ్.డి.ఫిరోజ్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం.**

**దివ్యాంగురాలికి చక్రాల కుర్చీ అందజేసిన దివ్యాంగుల సంక్షేమ సంఘం.**



**పల్లె వెలుగు నంద్యాల.** తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్ వార్డు పర్యటనలో, నంద్యాల 25 వ వార్డు లో నివసించే దివ్యాంగురాలు ప్రభావతి ,తనకు చక్రాల కుర్చీ ఇప్పించి,పెన్షన్ మంజూరు అయ్యేలా చూడమని కోరడం జరిగింది. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షురాలు విజయ్ గౌరీ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? కు తెలియ చేశారు. గురువారం ఎన్ఎండి ఫిరోజ్ పుట్టినరోజు పురస్కరించుకుని నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫిరోజ్ చేతుల మీదుగా దివ్యాంగురాలికి చక్రాల కుర్చీ అందజేశారు. ఈ సందరరేగా ఫిరోజ్ మాట్లాడుతూ ఆమెకు పెన్షన్ మంజూరూ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎవిఆర్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షురాలు విజయ గౌరీ, నంద్యాల ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాకా శివశంకర్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇమ్మడి రామకృష?డు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పై రైతులు ఆందోళన చెందవద్దు



**దొర్నిపాడు సెప్టెంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలం రైతులు యూరియాపై ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారిని ప్రమీల అన్నారు, గురువారం ఆమె మాట్లాడుతూ నంద్యాలజిల్లాకు సెప్టెంబర్ నాలుగున 2600 మెట్రిక్ టన్నుల యూరియా ఐదవ తేదీన 2600 మెట్రిక్ టన్నుల యూరియా సెప్టెంబర్ 10వ తేదీన 2600 మెట్రిక్ టన్నుల యూరియా సెప్టెంబర్ 13వ తేదీన 1500 మెట్రిక్ టన్నుల యూరియా, మొత్తం 9300 మెట్రిక్ టన్నులు నంద్యాల జిల్లాకు వస్తుంది.రైతు సేవా కేంద్రాలు మరియు సొసైటీలకు మార్క్ ఫెడ్ ద్వారా అందజేస్తారన్నారు.అవసరం ఉన్న రైతులు రైతు సేవ కేంద్రాలు మరియు సొసైటీల ద్వారా అందజేస్తామని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## గాజులపల్లె వాసి ఫరహానకు డాక్టరేట్.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె మెట్టకు చెందిన పఠాన్ మాలి భాష కుమార్తె ఫరహానకు అనంతపురం జిల్లా శ్రీక్రిష?దేవరాయ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ దక్కింది. ప్రొఫెసర్ ఎం.వి లక్ష్మయ్య పర్యవేక్షణలో "ఫిజికల్ స్టడీస్ ఆన్ ది ప్రాపర్టీస్ ఆఫ్ ఏఐ డోప్ డు జెడ్ ఎన్ వో థిన్ ఫిలిమ్స్ బై ఆర్ ఎఫ్ మ్యాగ్న ట్రాన్ స్పటరింగ్ (ఫిజిక్స్)" అంశం పై పరిశోదన చేసినందుకు డాక్టరేట్ ప్రదానం చేశారు. పరిశోధనలో భాగంగా అంతర్జాతీయ,జాతీయ సమావేశాల్లో 13 సార్లు పాల్గొని 7 పరిశోధన పత్రాలు ప్రచురించారు. ఉన్నత చదువులు చదివి డాక్టరేట్ అందుకోవడంతో కుటుంబ సభ్యులు, బందు మిత్రులు ఫరహానను అభినందించారు.

## చిన్నపిల్లలకు దారి వేయండి మహా ప్రోబో.

**వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుర్రం డేవిడ్ రాజ్**



**రాజుపాలెం సెప్టెంబర్ 4 పల్లె వెలుగు** రాజుపాలెం మండలంలోని వెంగళయపల్లెలో అంగన్వాడి సెంటర్ వద్ద రోడ్డు సరిగా లేనందువల్ల చిన్న పసి పిల్లలు చాలా ఇబ్బందులు పడుతూ అంగన్వాడి సెంటర్ కు వెళుతూ ఉన్నారు. చాలాసార్లు చిన్న పిల్లలు కాలువ లో పడి గాయాల పాలు కూడా అయ్యారు. వర్షం వస్తే అంగన్వాడి సెంటర్ ముందు నీరు ఉద ృతంగా ప్రవాహం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వ అధికారులు ,పెద్దలు అంగన్వాడి సెంటర్ పిల్లలను గుర్తించి అంగన్వాడి సెంటర్ ముందు దారి వేయాలని డిమాండ్ చేస్తున్నారు. అంగన్వాడి సెంటర్ ముందు దారి వేసేంతవరకు మా పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి చిన్నారులు పాల్గొన్నారు.

## అన్నం పెట్టె రైతులకు దిక్కు తోచని స్థితిలోకి నెట్టేసిన కూటమి సర్కార్ -

**ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా**



**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 4పల్లె వెలుగు** అదిగో వచ్చేస్తుంది ఇదిగో వచ్చేస్తుంది అని రైతులకు మభ్య పెడుతున్నారు కానీ యూరియా అయితే రైతులకు అందడం లేదు.. ఈ రోజు బ్లాక్ లో యూరియా మూట వెయ్యి రూపాయలు పట్టి కొందాం అనుకున్నా దొరకడం లేదు. ఇలాంటి దౌరాగ్యే పరిస్థితి ఎప్పుడూ లేదు. రైతులకు సకాలంలో యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమయింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రైతులకు యూరియా అందించాలి. ఏటా 7 లక్షల టన్నుల యూరియా అవసరం. కూటమి ప్రభుత్వం 4- 5 లక్షల టన్నులు ప్రైవేటు వ్యాపారస్తులకు ఇచ్చేసింది.. తిరిగి వాళ్ళే యూరియా అమ్ముకున్నారు అంటోంది. బస్తా ఎక్కువ ధరపెట్టి కొనాలన్నా దొరకడం లేదు. వరి పంటలు సాగు చేసే సమయంలో ముఖ్యంగా కావలసిన యూరియా మునుపెన్నడూ లేని విధంగా కొరత రావటం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది.అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన ఒక్క యూరియా బస్తా కూడా రైతులకు అందడం లేదు. పక్క రాష్ట్రాలకు యూరియా తరలించి సొమ్ము చేసుకుంటే కఠిన చర్య

## వ్యా.కా.స. జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి.

**జిల్లా నాయకులు గుర్రం డేవిడ్ రాజ్**




**రాజుపాలెం సెప్టెంబర్ 4 (పల్లె వెలుగు** పాలక ప్రభుత్వాల ఊహాజనిత అభివ ృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నది. మోడీ రాజ్యసభలో బలం లేక అప్రజాస్వామిక ఆర్డినెన్స్ చట్టాలు చేస్తున్నారు. ఎస్.ఈ.జెడ్, ఇండో సోలార్, ల్యాండ్ పుల్లింగ్ పేరుతో పేదల ఆస్తులు కాజేస్తున్నారు. భవిష్యత్ తరాలకు దేశంలో ఆహార ధాన్యాల కొరత రానున్నది. జిల్లాలో భూ కబ్జాలు పెరిగాయి. గ్రామీణ రైతు, కూలీలు ఐక్యంగా ప్రతికటించాలి. గుర్రం డేవిడ్ రాజ్ . 2025 సెప్టెంబర్ 4వ తేదీ తాసిల్దార్ స్థానిక కార్యాలయంలో, జాతీయ కౌన్సిల్ సమావేశాలు కరపత్రాలు విడుదల చేసి అనంతరం గుర్రం డేవిడ్ రాజ్ మాట్లాడుతూ... 2025 సెప్టెంబర్ 8, 9,10, తేదీలలో, కడప నగరంలోని హరిత హోటల్ నందు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ( ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు. ) "జాతీయ కౌన్సిల్ సమావేశాలు" జరుగుతున్నాయని, కేరళ, పశ్చిమబెంగాల్, త్రిపుర, రాజస్థాన్, తమిళనాడు తదితర 22 రాష్ట్రాల ప్రతినిధులతో పాటు, కేరళ ప్రభుత్వ చైర్పర్సన్ మాజీ ఎంపీ విజయ రాఘవన్, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు డాక్టర్ శివదాసన్, బెంగాల్ త్రిపుర మాజీ మంత్రులు హాజరవుతున్న ఈ సమావేశాలు జయప్రదం కావాలని, గ్రామీణ వ్యవసాయ కార్మికుల సమస్యలపై జరిగే చర్చలు సఫలం కావాలని, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా కమిటీ కోరుకుంటుందన్నారు. నేడు దేశంలో ప్రజలు 100 కి 68 మంది గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ప్రధాన వ ృత్తి వ్యవసాయము, పాడి పరిశ్రమ అని తెలిపారు. వ్యవసాయం లాభదాయకంగా లేదని, పాడి పరిశ్రమ మూతపడిందని, పాలక ప్రభుత్వాలు ఆదుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. భవిష్యత్తు తరాలకు ఆహార ధాన్యాల కొరత రానున్నదని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి, ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి పాలక ప్రభుత్వాలు ఊహాజనిత అభివ ృద్ధి పేరిట, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. గతంలో విజన్ 2020 విఫలమైందని, నేడు మళ్ళీ విజన్ 2047 పెట్టారని వారు గుర్తు చేశారు. 2013 సమగ్ర భూ పరిరక్షణ సమగ్ర చట్టంకు తూట్లు పుడిచే విధంగా దొడ్డిదారిన బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం 2018 సవరణ చట్టం ఒక్క శాతంగా ఉన్న కార్పొరేట్, బడ పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకురావడానికి ప్రయత్నించిందని, ఢిల్లీ కేంద్రంగా రైతాంగ ఉద్యమం ఒకటిన్నర సంవత్సరం మొక్కవోని ధైర్యంతో 605 మంది ప్రాణ త్యాగాలతో తిప్పికొట్టారన్నారని గుర్తు చేశారు. చట్టాలను అమలు చేయాల్సిన పాలకులే చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. రాజ్యసభలో బిజెపి కి బలం లేక ప్రజాస్వామిక పద్ధతుల్లో ఆడియన్స్ రూపంలో చట్టాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. జిల్లాలో భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ఎస్సీ, ఎస్టీ, బీ.సీ, చేతి వ ృత్తి దారుల, మైనార్టీ, ఒంటరి మహిళల, పేద రైతుల భూములను అన్యక్రాంతం చేసుకుంటున్నారని వారి అరణ్య రోదన వినేవారు లేకుండా పోతున్నారని వారు గుర్తు చేశారు. జిల్లాలోని అధికారులు రాజకీయ ఒత్తిళ్ళను ఎదుర్కొంటున్నారని, కొద్దిమంది లంచాలకు లొంగిపోతున్నారని, తప్పుడు పనులు చేయలేక సెలవులు పెట్టి పోతున్నారని, పేద ప్రజలు కోర్టుల్లో న్యాయపోరాటాలకు సంసిద్ధం కావాల్సిన దుర్గతి ఏర్పడిందని వారు తెలిపారు. కరపత్రాల విడుదలలో ఓబయ్య, పవన్, షరీఫ్, ఖలీల్ పాల్గొన్నవారు , పాల్గొన్నారు.

## గ్రామాలలో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించే పరిస్థితి లేదు..

**గడివేముల ఎస్సై సీసీ నాగార్జున రెడ్డి..**




నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలోగల బిలకల గూడూర్ గ్రామంలో గడివేముల ఎస్సై గ్రామ ప్రజలతో సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశంలో గ్రామాలలో రాజకీయాలకు కులమతాలకు అతీతంగా ఎవరైనా అల్లర్లు స ృష్టించి గొడవలు ఏర్పాటు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే పరిస్థితి లేదు అని ఎస్సై సి సి నాగార్జున రెడ్డి ప్రజలకు తెలియజేశారు, గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో అందరు గడపాలని మీరు మీ కుటుంబాలు మీ పిల్లలు భవిష్యత్తుల గురించి ఆలోచించి మంచి భవిష్యత్తులో నడిచే విధంగా ఉండాలి, గ్రామంలో మైనర్ విద్యార్థులకు బైకులు ఆటోలు వంటివి నడిపిన వారి తల్లిదండ్రులకు శిక్ష పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి, మాది పలన పార్టీ అని గ్రామంలో గొడవలు స ృష్టిస్తే చట్టం ఎదుట ఇంతటివారినైనా శిక్షించే అధికారం పోలీసులకు ఉంది. గ్రామాలలో మద్యం దుకాణాలు నిర్వహించిన అలాంటి వారిని పేర్లను మాకు తెలియజేస్తే వారిపైన తగు చర్యలు తీసుకుంటాం. ఇళ్ళ ముందు బైకులు ఆటోలు ట్రాక్టర్లు వాటికి సంబంధించిన విలువైన వస్తువులను మీ ఇంటి ముందర ఉంచుకొని వాటికి భద్రపరచుకునే విధంగా ఏర్పాటు చేసుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిలకల గూడూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## బలపంముక్క పై గురువు గురించి సూక్ష్మ చిత్రాలు

**-గురువే మార్గదర్శి.బలపం పై సందేశచిత్రాలు**

**-చింతలపల్లె కోటేష్**





**నంద్యాల . సెప్టెంబర్ 04 . (పల్లె వెలుగు ):**నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న అవార్డు గ్రహీత చింతలపల్లె కోటేష్ జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని చిన్న బలపం ముక్క పై వాటర్ కలర్ పెయింటింగ్స్ తో మైక్రో బ్రష్ ద్వారా గురువు యొక్క గొప్పతనం గురించి వేశారు. ఈ చిత్రం 2 గంటల వ్యవధిలో వేశారు.ఈ చిత్రంలో త్రిమూర్తులైన బ్రహ్మ, విష?వు, ఈశ్వరుడు మరియు సర్వేపల్లి రాధాకృష?న్ , ఒక విద్యార్థి గురువుకు గౌరవ వందనం చేస్తున్నట్లు ఇలా సూక్ష్మ చిత్రాలు వేశారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ గురువు అంటే ఒక మార్గదర్శి. అజ్ఞానాన్ని తొలగించి వెలుగు చూపించే వ్యక్తి.అందుకే గురు బ్రహ్మ, గురు విష?, గురు దేవో మహేశ్వరా. గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః అని అంటారు. గురువులను త్రిమూర్తులతో పోలుస్తారు. సర్వేపల్లి రాధాక ృష?న్ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 5 న జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటున్నాము. దివంగత రాధాక ృష?న్ గొప్ప విద్యావేత్త, తత్వవేత్త, నీతి గల రాజకీయ నాయకులు, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పదవి చేశారు.1954 లో భారతదేశంలో అత్యున్నత భారతరత్న పురస్కారం అందుకున్నారు. ఎన్నో గౌరవ పురస్కారాలు అందుకున్న వ్యక్తి. ఉపాధ్యాయులలో అత్యంత ఆలోచన కలవారు. ఆయన విద్యాభోధన చేస్తుంటే విద్యార్థులు ఎంతో శ్రద్దగా వినేవారు. ఉత్తమ విలువలు గల ఉత్తమ ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాక ృష?న్. అందుకే ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటాము. శిష్యులను జ్ఞానవంతులు తీర్చి దిద్దడంలో గురువు యొక్క క ృషి వెలకట్టలేనిది. జీవితంలో ఉన్నత స్థానం ఇచ్చేది గురువే. అందుకే తొలి వందనం గురువుకే.ప్రతి శిష్యునికి పలకమీద బలపం పెట్టి అక్షరాలు నేర్పేది గురువే.అందుకే ఈ బలపం మీద గురువు గొప్పతనం గురించి ఎంతో సందేశమిచ్చే చిత్రాన్ని సూక్ష్మ చిత్రాలతో వేశానని కోటేష్ తెలిపారు. ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు.

## అంతర్జాతీయ రోబోటిక్ ప్రదర్శనలో ఆర్జీఎం విద్యార్థులు




**పాణ్యం,సెప్టెంబరు 4, పల్లె వెలుగు :** ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల ఏఐ ఎంఎల్ విభాగానికి చెందిన 10 మంది విద్యార్థులు అంతర్జాతీయ రోబోటిక్ కాంపిటీషన్ లో పాల్గొన్నారు.న్యూ ఢిల్లీ లోని నోయిడా లో టెక్నోజియాన్ వరల్డ్ కప్ ఛాంపియన్షిప్ 9.0 అనే అంతర్జాతీయ రోబోటిక్ పోటీ ప్రదర్శన ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 2 వరకు జరిగింది.ఈ పోటీ ప్రదర్శనలో 65 దేశాలకు చెందిన 3500 విద్యార్థులు పాల్గొన్నారు. అక్కడ జరిగిన పోటీ ప్రదర్శన లో ఆర్జీఎం కళాశాల లోని ఏఐ ఎంఎల్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన ఆర్ ఓ ఎస్ లాబ్ లో నైపుణ్యం సంపాదించి డిపార్ట్మెంట్ నుండి పది మంది విద్యార్థులు తాము తయారుచేసిన రోబోట్ లతో హెచ్ఓడీ డా.జీ. కిషోర్ కుమార్ మరియు అధ్యాపకుడు హర గోపాల్ ఆధ్వర్యం లో విద్యార్థులు తమ నైపుణ్యాలను అంతర్జాతీయ ప్రదర్శన లో ప్రదర్శించారు. విద్యార్థుల క ృషికి మరియు కాలేజీ తరపున ప్రపంచ పోటీ ప్రదర్శన లో పాల్గొన విద్యార్థులకు కాలేజ్ చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతిరాముడు, ప్రిన్సిపాల్ డా.జయ చంద్ర ప్రసాద్,డీన్ డాక్టర్ అశోక్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## డాక్టరేట్ కు అర్హత సాధించిన హాజీ భాష

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 4 :** బండి ఆత్మకూరులోని ఆదర్శ పాఠశాలలో రసాయన శాస్త్రంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మేసన్ హాజీ భాష డాక్టరేట్ కు అర్హత సాధించారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఆబుదూర్ రఫీ గురువారం సాయంత్రం తెలిపారు. రసాయన శాస్త్రంలో ఉపాధ్యాయుడుగా ఉన్న హాజీ భాష ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో పి హెచ్ డి అవార్డుకు గాను అర్హత సాధించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ద్వారా కెమిస్ట్రీలో డాక్టర్ ఆఫ్ ఫెలోషిప్ కి అర్హత సాధించారు. ప్రొఫెసర్ డాక్టర్ ప్రసాదరావు పర్యవేక్షణలో డిజైన్ గ్రీనర్ సింథసిస్ ఆఫ్ న్యూ బయోలాజికల్ యాక్టివ్ ఆఫ్ అమినోపాస్ పెట్స్ మీద థిరీస్ సబ్మిట్ చేశారని ప్రిన్సిపాల్ తెలిపారు. హాజీ బాష డాక్టరేట్ పొందిన సందరరేగా ఆదర్శ పాఠశాల లో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు



**పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం** ఆదర్శ పాఠశాలలో గురువారం సాయంత్రం ఉపాదయ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ సయ్యద్ అబ్దుల్ రఫీ ఉపాధ్యాయులందరికీ తగిన బహుమతులతో సత్కరించారు. ఉపాధ్యాయులు కూడా ప్రిన్సిపాల్ ను సన్మానించగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాల్లో అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలి

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 4 పల్లె వెలుగు** రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసిన పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న రాష్ట్రం వ్యాప్తంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు,డిగ్రీ,ఇంటర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో అధ్యాపకులు,పాఠశాలలో ఆర్ట్ మరియు క్రాఫ్ట్ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న కోరారు. గత మంగళవారం కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యా రంగం బాగుపడాలంటే ముందుగా ఆయా విద్యాలయాల్లో వున్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. 10 సంవత్సరాలుగా ఏ ఒక్క అధ్యాపకుల పోస్టుల భర్తీకి సంబంధించిన ఒక్క నోటిఫికేషన్ కూడా పాలక ప్రభుత్వాలు విడుదల చేయలేదని, కంటితుడుపు చర్యగా అప్పుడప్పుడు అతి తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేశారని మండిపడ్డారు.రాష్ట్రంలోని అన్ని విద్యాలయాల్లో కూడా కాంట్రాక్ట్ పద్ధతిన అర్హతలేని వారితో వారితో భోదనలు చేస్తున్నారని,దీని వలన ప్రభుత్వ విద్యాలయాల్లో సరైన విద్య లేకపోవడం వలన ప్రయివేట్ వారిదే ఆధిపత్యం అయిందాన్నారు. ఇక విశ్వవిద్యాలయాల్లో

అధ్యాపాకుల పోస్టుల భర్తీ లేకపోవడం వలన పరిశోధనలు లేక చాలా అధ్వాన్న పరిస్థితి నెలకొంది అన్నారు. ఇక డిగ్రీ,ఇంటర్, పాలిటెక్నిక్ కళాశాలలు కూడా పరిస్థితి అంతే అన్నారు. ఈ కళాశాలల్లో నాణ్యమైన విద్యలేక ప్రభుత్వ విద్య దిగజారిపోయిందన్నారు. అదే విదంగా డిఎస్సి నోటిఫికేషన్ లో పాఠశాలలల్లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ల పోస్టులు లేవన్నారు.వాటిని తక్షణమే భర్తీ చేయాలని కోరారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా పి సుదర్శన్ ఎంపిక.



**రుద్రవరం. పల్లె వెలుగు :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా పి సుదర్శన్ ఎంపికయ్యారు. ఆయన గత 24 సంవత్సరాల నుంచి వివిధ పాఠశాలల్లో పనిచేశారు. ప్రస్తుతం రుద్రవరం మండలంలోని ఆర్ నాగులవరం గ్రామంలో ఉన్న ఎంపీపీ ఎస్,పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయునిగా విద్యార్థులకు బోధనలే కాకుండా క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్ది పాఠశాల అభివ ృద్ధికి క ృషి చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం తనదైన శైలిలో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకు వెళుతున్న పి సుదర్శన్ సేవలు గుర్తించి జిల్లా కలెక్టర్ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేశారు. ఉపాధ్యాయ దినోత్సవ సందరరేగా ఆయనను ఉన్నతాధికారులు మేమెంటో ప్రశంసా పత్రంతో సన్మానించనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైనందుకు పలువురు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు ఆయనను అభినందించారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మండలంలోని చిన్నకంబలూరు సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందరరేగా సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్, అలాగే అన్ని సర్వేలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరము సిబ్బందితో సమీక్ష నిర్వహించి గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు పారిశుధ్యం లోపించకుండా చూసుకోవాలని సూచనలు ఇచ్చారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్య వహిస్తే చర్యలు తప్పన్నారు. ఆమె వెంట వీఆర్వో వెంకటనారాయణ, కార్యదర్శి అరవింద నాయక్ సచివాల సిబ్బంది ఉన్నారు.



# సరైన అనుమతులు లేని ఎమ్మిగనూరు లో ఉన్నటువంటి శ్రీరామ మరియు రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలను సీజ్ చేయాలి,,,





## ప్రైవేట్ పాఠశాల వత్తాసు పలుకుతున్న ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి,,,,, కోసిగి రోడ్లో ధర్నా మరియు రాస్తారోక చేసిన విద్యార్థి సంఘ నాయకులు,,,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 5** ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు లేని శ్రీరామ పాఠశాల మరియు రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలను సిజ్ చేయాలని ఈరోజు ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ పాఠశాలాల బయట మరియు కోసిగి రోడ్ లో ధర్నా నిర్వహించి రాస్తరోక చేయడం జరిగింది. ఈ సందరరేగా విద్యార్థి సంఘం నాయకులు ఉదయ్ శేఖర్ ఆఫ్రిది రఘునాథ్ క ృష? కాజా సురేష్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులు చే బోధించడం జరుగుతుందని సరైన వసతులు లేకపోయినా విద్యార్థులు తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ దీనికి ఆధానంగా బుక్స్ యూనిఫామ్ మిగతా ఫీజు లతో కలిపి విద్యార్థుల తల్లిదండ్రులను ముక్కు పిండి వసూలు చేయడం జరుగుతుంది,అదేవిధంగా బస్సులకు వ్యాన్లకు సరైన ఫిట్నెస్ లేకుండా పరిమితికి మించి విద్యార్థులను పశువుల్లా ఎక్కించుకొని తరలించడం జరుగుతుంది అని వారు ఆరోపించారు . ఇవే కాక పాఠశాలల్లోనే వారి గ ృహాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది వారు వంట చేసుకునేటటువంటి వంటగ్యాస్ అనుకోని ప్రమాదం జరిగితే విద్యార్థులకు ప్రాణహాని తలెత్తే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,కొన్ని తరగతి గదుల్లో ఫ్యాన్ల విద్యార్థులు ఉక్కపోత కీ గురువుతున్నారు. కొన్ని పాఠశాలలకు ఫైర్ పర్మిషన్ లోను గ్రౌండ్ పర్మిషన్ విషయంలోనూ ప్రభుత్వం నుండి ఎలాంటి పర్మిషన్ లేకపోయినా ఎంఈఓ ఆంజనేయులు ప్రైవేట్ పాఠశాలల దగ్గర ముడుపులు తీసుకుని పర్మిషన్లు లేకపోయినా ఉన్నాయాని స ృష్టించడం జరిగింది. కావున పై విద్యాధికారులు ఎమ్మిగనూర్ ప్రైవేటు పాఠశాలకు వత్తాసు పలుకుతున్న మండల విద్యాధికారి ఆంజనేయులు ను సస్పెండ్ చేసి శ్రీరామ రవీంద్ర విద్యా నికేతన్ పాఠశాలలను సీజ్ చేయాలని వారి డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

## ఘనంగా టీచర్స్ డే..



**కోసిగి, సెప్టెంబర్ - 04 (పల్లె వెలుగు):** మండల కేంద్రంలో శ్రీ చౌడేశ్వరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష? జయంతిని పురస్కరించుకొని పాఠశాల హెచ్ఎం క ృష?మూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం చాలా ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం క ృష?మూర్తి, గోపాల్, వీరేష్, మరియు పాఠశాల సిబ్బంది కలిసి సర్వేపల్లి రాధాక ృష? చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెచ్ఎం క ృష?మూర్తి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష? గారు ఉపాధ్యాయునిగా ఉంటూ, గొప్ప సేవలు చేశాడని, ఆ సేవలను గుర్తింపుగా ప్రభుత్వం ఉప రాష్ట్రపతిగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గోపాల్,వీరేష్, గోవర్ధన్, పర్వీన్, లక్ష్మీ, ఉమా, శ్రావణి, హేమలత, భవాని, హనుమంతి, చాముండేశ్వరి, వీరభవాని, పద్మ, రాఘవేని, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దళితు లు రైతు. ఆవేదన.న్యాయం చేయండి మహాప్రభు



**.పోరుమామిళ్ల, సెప్టెంబర్ 4 పల్లె వెలుగు** సారూ...న్యాయం చేయండి, మోసం చేశారు అంటూ టేకూరుపేట గ్రామానికి చెందిన పేద రైతు జిల్లా కలెక్టర్ ను, ఉన్నతాధి కారులను వేడుకుంటున్నాడు. సర్వే నెంబర్ 666లో 98 సెంట్లు,సర్వే నెంబర్ 6734-1లో 2.17 ఎకరాల భూమి టేకూరుపేటలో మాకు 1954 సంవత్సరం నుంచి వంశ పారంపర్యంగా వస్తోందన్ని, దాయాదులతో కలిసి ఉమ్మడిగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని అదే గ్రామానికి చెందిన ఇసుకల హస్సానయ్య చెబుతున్నారు. తన దాయాది అయిన ఇసుకల నత్తానియేల్ మాకు తెలియకుండా లో..లోపల మొత్తం భూమి 3.15 ఎకరాలు ఆన్ లైన్ చేయించుకొని చదువు, సంధ్యలు తెలియని నాకు తెలివిగా మోసం చేయడం జరిగిందని మంగళవారం విలేఖరుల సమావేశంలో హస్సానయ్య ఆవేదన వ్యక్తం చేశారు. నిదానంగా విషయం తెలుసుకొన్న మేము అందరమూ కలిసి నత్తానయ్యను నిలదీయగా ఏమీ లేదులే అన్ని విషయాలు మాట్లాడుకొని అందరమూ సమానంగా తీసుకుందాము అని చెప్పి తెలివిగా కాలయాపన చేస్తూ వచ్చాడు అన్నారు. ఈ విషయం మీద ఎన్నోసార్లు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి మా బాధను తహసీల్దార్, ఆర్ఐ, విఆర్ఓ కు చెప్పుకున్నామని, అర్జీలు ఇచ్చుకున్నామని అయినా మాకు న్యాయం జరుగడం లేదని రోదిస్తూ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో... వాళ్లు నన్ను ఏమి చేస్తారులే, వాళ్ళతో ఏమి అవుతుందిలే అన్న బరితెగింపుతో మొత్తం భూమిని నత్తానయ్య తన భార్య పేరుమీద 2025 ఆగస్ట్ 26 న రిజిస్టర్ చేయించుకున్నాడని వాపోతున్నాడు. ఈ రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి మా భూమి మాకు వచ్చేలాగ అందరికీ సమంగా పంచి ఇచ్చి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తహసీల్దార్ ను కోరుతున్నారు.

# డాక్టర్ అగస్టిన్ రాజ్ ఆధ్వర్యంలో సి ఎస్ ఐ క్యాంబెల్ హాస్పిటల్ సస్యశ్యామలం

### మునుపెన్నడు లేని విధంగా సుందరవదనంగా తీర్చిదిద్దిన డాక్టర్

### మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాయిలో 150 మంది సిబ్బంది

### గతంలో లేని విధంగా 12 మంది డాక్టర్లు తో సేవలు

**జమ్మలమడుగు సెప్టెంబర్ 4 (పల్లె వెలుగు)** మంచితనానికి మారుపేరుగా పిలుచుకొనే సీఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి .ఏ.అగస్టిన్ రాజ్ జమ్మలమడుగు ప్రాంత ప్రజలందరికీ సుపరిచితుడే, ఈయనకు సౌమ్యుడిగా, ఎవరిని నొప్పించకుండా హాస్పిటల్ లో ఉండే సిబ్బందిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారనే ముద్ర ఈయనపై ఉంది. అసంత ృత్తులు గాని, వర్గ విభేదాలు కానీ రాకుండా చూడటంలో ఈయన కీలకపాత్ర పోషిస్తున్నారు. సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ రాయలసీమలోనే ప్రథమంగా 120 సంవత్సరాలకు పైబడి నుంచి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న ఘనత మన సిఎస్ఐ కామెల్ హాస్పిటల్ కి చెందింది. ఈ ఆసుపత్రి అత్యవసర సమయాలలో ముందుగా గుర్తొచ్చే ఆసుపత్రి క్యాండిల్ హాస్పిటల్ మాత్రమే అని చెప్పడంలో సందేహం లేదు. దానికి కారణం డాక్టర్ జి ఏ అగస్టిన్ రాజ్ అని ప్రజలు అనుకుంటున్నారు. ఈయన ఏ సమయంలో అయినా ఏ వైద్యానికైనా అన్ని విధాలుగా ప్రజలకు సహకరిస్తూ వైద్యం కోసం వచ్చే రోగులతో ప్రేమగా పలకరిస్తూ ,నాణ్యమైన వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యమని డాక్టర్ అగస్టిన్ రాజ్ ఎన్నో సందరాలేలో తెలియజేస్తూ ఉంటారు.

**డాక్టర్ అగస్టిన్ రాజ్ 2018 ఆగస్టు 15న ప్రమాణస్వీకారం** డాక్టర్ అగస్టిన్ రాజ్ 2018 ఆగస్టు 15న సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అక్కడనుండి ఆయన వెను తిరగలేదు. క్యాంబెల్ హాస్పిటల్ ను అభివ ృద్ధి పథంలో నడిపి, రాయలసీమ స్థాయిలో క్యాంబెల్ హాస్పిటల్ ను ప్రజలలో చెరిగిపోని ముద్ర వేశారు. గతంలో లేని విధంగా 12 మంది డాక్టర్లు,150 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకొని హాస్పిటల్ ను ముందుకు సాగిస్తున్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కార్పొరేట్ స్థాయిలో 100 పడకలతో అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పించి ప్రజలకు సేవ చేస్తున్నారు. ఒకప్పుడు క్యాంబెల్ హాస్పిటల్ కాంపౌండ్ లోపల ముళ్ళ పొదలతో నిండి ఉండేది. ఈయన సూపరింటెండెంట్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి కాంపౌండ్ లోపల ముళ్ళ పొదలు లేకుండా క్యాంబెల్ హాస్పిటల్ ఆవరణంలో పరిశుభ్రతను ఏర్పాటు చేశారు. అలాగే హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ ,ఈ హెచ్ ఎస్ ప్రజలకు అందుబాటులో ఉంచి, పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం పొందే విధంగా చేస్తున్నారు.



**ఉచిత మెగా వైద్య శిబిరంతో మరింత ముందడుగు** జమ్మలమడుగు ప్రాంత ప్రజలకు క్యాంబెల్ హాస్పిటల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి ఒక్క నెల మొత్తం ఉచితంగా చూపించుకునే అవకాశం కల్పించినారు. అలాగే షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి ఉచితముగా టోకెన్, షుగర్ మందులపై 25% డిస్కౌంట్ ఇచ్చి పేద మధ్యతరగతి కుటుంబాలకు వెసులుబాటు కల్పించారు. జమ్మలమడుగు ప్రాంత ప్రజలలో పేదలకు తక్కువ ధరలకు వైద్యం అందించడంలో క్యాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టిన్ రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారని, రోజు రోజుకు హాస్పిటల్ అభివ ృద్ధి చేస్తూ, హాస్పిటల్కు సరిపడా కార్మికులను తీసుకుంటూ మరింత అభివ ృద్ధి పథంలో ముందుకు నడుపుతున్నారని జమ్మలమడుగు ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టిన్ రాజ్ క్యాంబెల్ హాస్పిటల్ లో ఎక్కువ కాలం ఉంటే హాస్పిటల్ అభివ ృద్ధి ఇంకా ఇంకా ముందుకెళ్తుందని మనమందరం ఆశిద్దాం..

# పదోన్నతులు పొందిన వారికి జిల్లాకు కేటాయింపు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 4 :** నంద్యాల జిల్లాలో ఈఓఆర్డిలు ఏవోలు పనిచేస్తున్న వారికి ఎంపీడీవో లుగా పదోన్నతులు పొందే విషయంపై పలువురిని జిల్లాకు కేటాయించారు. బండి ఆత్మకూరులో ఈఓఆర్డిగా ఉన్న రామక ృష?వేణికి, మహానంది మండలంలో ఈ ఓ ఆర్ డి గా పనిచేస్తున్న నాగేంద్రకు, పాములపాడు మండలంలో ఏవో గా పని చేస్తున్న గాయత్రి కి, బేతంచర్ల లో పనిచేస్తున్న దస్తగిరి బాబుకు, పదోన్నతులు కల్పించే విషయంపై నంద్యాల జిల్లాకు కేటాయించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంపీడీవో పోస్టుల నియామక విషయంలో వీరంతా తమ పలుకుబడులను ఉపయోగించి ఎంపీడీవో పోస్టులను పొందేందుకు రాజకీయ ప్రయత్నాలను చేసుకుంటూ ఉన్నారు

# 6 న మండల సర్వ సభ్య సమావేశం:

## ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప:



**శిరివెళ్ళ:- పల్లె వెలుగు** స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఈ నెల 6 వ తేదీన మండల సర్వ సభ్య సమావేశము నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మండల సర్వ సభ్య సమావేశం ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ నాయక్ మొహమ్మద్ వసీం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు:ఈ సమావేశానికి జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని కోరారు. మండల స్థాయి అధికారులు తమ శాఖకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీవో మల్లేశ్వరప్ప కోరారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సందర్శించిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజర్ సెక్రటరీ పి.వి.ఐ. రాజు

**కలసపాడు, సెప్టెంబర్ 4 పల్లె వెలుగు** కలసపాడు మండలం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో, చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణిరావు ఆదేశానుసారం, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి.వి.ఐ. రాజు హాస్పిటల్ సందర్శించడం జరిగింది.హాస్పిటల్లో డాక్టర్ శైలజ గారు, డాక్టర్ సాయి తేజ గారు, సిహెచ్ఓ వెంకట సుబ్బమ్మ, ఎం.పి.హెచ్.ఎ రామతీర్థం అందరినీ కలవడం జరిగింది.వాతావరణ మార్పులు, విపరీతమైన వర్షాల కారణంగా ఎక్కడ చూసినా నీరు నిల్వ ఉండటం వలన విషజ్వరాలు సోకి చాలామంది హాస్పిటల్ పాలవుతున్నారు. ఇదే అదునుగా చూసుకొని ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రజల నుండి తీవ్రంగా దోచుకుంటున్నాయి. కాబట్టి ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని రకాల మందులు ఉంచి, ప్రభుత్వ ఆసుపత్రుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలంటూ కోరడమైనది. ప్రజలకు సత్వరమే చికిత్స అందించడానికి డాక్టర్లు అందుబాటులో ఉండాలని, గ్రామ గ్రామాన 104 సర్వీసులు వెళ్లి వ్యాధిగ్రస్తులకు తగిన మెడిసిన్ ఇచ్చి, అంటు రోగాలు వ్యాపించకుండా జాగ్రత్తలు చెప్పాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు ఐ. ప్రభుదాస్, పి. ప్రసాద్, ఎస్. సుధాకర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం పోస్టుల భర్తీ కి ఒకచోట అనుమతిస్తే మరొక చోట పోస్టింగ్స్...

**కడప ఇన్చార్జ్ సెప్టెంబర్ 4 పల్లె వెలుగు** ఆర్సీఏం యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలి.... ఆర్ సి ఏం స్కూల్స్ యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు కుమ్మక్కు అయ్యి అధ్యేచ్ఛగా అక్రమాలు...తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి...ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడప డిఈఓ కార్యాలయం వద్ద ఆందోళన.... కడప జిల్లా వ్యాప్తంగా రోమన్ క్యాథలిక్ మిషన్(ఆర్ సి ఏం ) యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కాకుండా ఒక చోట భర్తీ చేయాల్సిన పోస్టులను మరొక చోట చెసిన ఈ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలుకు పంపాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం కడపలోని డిఈఓ కార్యాలయం వద్ద ఆర్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం డిఈ ఓ షాంసుద్దీన్ గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ఆర్ సి ఏం యాజమాన్య ప్రభుత్వ అనుమతులతో గత సంవత్సరం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు. ఇవి కూడా ఎక్కడ రోస్టర్ పాయింట్స్ పాటించకుండా. అదేవిధంగా ఆర్సిఏం యాజమాన్యం ఇంకా భరితెగించి ఆర్జెడి, డిఈఓ అనుమతులు ఇచ్చిన ఆదేశాలను పక్కన పెట్టి, ఆర్సీఏం యాజమాన్యం రోస్టర్ పాయింట్లను, పాఠశాలలను, ప్రాంతాన్ని తారు మారు చేసి ఇష్టం వచ్చి నట్లు ఉద్యోగాలు ఇచ్చారు. మైదుకూరు మండలం కనిగిరి లో ఇవ్వాల్సిన పోస్టులను కడపలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ లో ఇక్కడివి అక్కడ అన్నట్లు ఇష్టం వచ్చినట్లు పోస్టింగ్ లు ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల నోటిఫికేషన్ ప్రకారం ఇచ్చిన పోస్టులను భేకతారు చేస్తూ కడప, మైదుకూరు, పోరుమామిళ్ల ఇలా చాలా మండల ఏంఈఓ ల తో ఆర్సీఏం యాజమాన్యం కుమ్మకు అయ్యి ఖజాన శాఖ వారిని కూడా బోల్తా కొట్టించి జీతాలు తీసుకుంటున్నారు. ఇలా ప్రభుత్వం ఒక




చోట పోస్టుల భర్తీ కి అనుమతులు ఇస్తే, ఆర్సీ ఏం యాజమాన్యం మరొకచోట తమకు ఇష్టం వచ్చిన వారికి పోస్టులను ఇచ్చి ఏద్దేచ్ఛాగా అక్రమాలకు పాల్పడుతున్నారని, వారి పైన విచారణ జరిపి, క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు పంపాలని డిమాండ్ చేశారు. అంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించ్చారు... ఈ కార్యక్రమం లో సాయి, హరీష్ కుమార్, నూర్ బాషా, ఇస్లాం, సాయి చందు సుహాయిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నానరు

# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పునరుద్ధరణ



**శిరివెళ్ళ : పల్లె వెలుగు**-మండల కేంద్రంలోని తగ్గ బజార్ లో మరమ్మతులకు గురైన ట్రాన్ ఫార్మర్ స్థానంలో ఫీట్నెస్ గల మరొక ట్రాన్స్ ఫార్మర్ ను పునరుద్ధరణ చేసినట్లు శిరివెళ్ళ మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ తెలిపారు. శిరివెళ్ళ మేజర్ పంచాయతీ పరిధిలోని తగ్గ బజారులో గత రెండు రోజుల క్రితం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులకు గురికాగా గ్రామపంచాయతీ మరియు వాటర్ వర్క్స్ సిబ్బంది గోపాల్ తదితరులు తక్షణమే ప్రత్యమ్నాయ చర్యల్లో భాగంగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి గురువారం నూతన ట్రాన్స్ఫార్మర్ను సైతం అమర్చినట్లు తెలిపారు. ఈ సందరరేగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా గ్రామపంచాయతీ వీధులలో గాఢాంధకారాన్ని నిర్మూలించేందుకు తక్షణ చర్యలు చేపట్టామని తక్షణ చర్యలకు సహకరించిన గ్రామపంచాయతీ సిబ్బంది గోపాల్ మరియు బ ృందంను ఈవో అశ్విని కుమార్ అభినందించారు.

# రూరల్ సిఐగా పనిచేస్తున్న మధుసూదన్ రావు కి శుభాకాంక్షలు

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 5** ఎమ్మిగనూరు రూరల్ సిఐగా పనిచేసిన మధుసూదన్ రావు ని జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయనకు పదవున్నత వచ్చినందుకు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపి శాలువా, భూకేతో సత్కరించడం జరిగింది ఆయన ఎమ్మిగనూరు రూరల్ సిఐ గా పనిచేసిన రోజులన్నీ పేద బడుగు వర్గాల సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యను పరిష్కరించడం జరిగింది . అదేవిధంగా ఆయన ఇంకా ఉన్నత పదవులను అలంకరించి ప్రజాసేవలో ఆ దేవుడు ముందుకు నడిపించాలని జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు కొనియాడడం జరిగింది ఈ కార్యక్రమనికి ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శవాల బుజ్జి బాబు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షురాలు కదిరి కోట పద్మమ్మ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు, ఎమ్మిగనూరు టౌన్ ఇన్చార్జి కదిరి కోట రాజ్ కుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం గ్రామ నాయకులు కత్తి ప్రభుదాస్, కులుమాల జయన్న పాల్గొన్నారు




# హోమ్ గార్డుల ఆదర్శం...పదవీ విరమణ పొందిన హోమ్ గార్డుకు రూ. 4,14,640 ఆర్థిక సాయంలి

**జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి చేతుల మీదుగా అందచేతలి**

**హోమ్ గార్డుల ఐకమత్యాన్ని అభినందించిన జిల్లా ఎస్.పి గారులి**



**కడప ఇంచార్జ్ సెప్టెంబర్ 4 పల్లె వెలుగు** కడప సెప్టెంబర్ 4: మానవత్వం, ఐకమత్యం కేవలం మాటల్లోనే కాదని జిల్లాలోని హోమ్ గార్డులు నిరూపించారు. తమతో కలిసి విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన హోమ్ గార్డుకు అండగా నిలబడి అభినందనలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ప్రొద్దుటూరు పట్టణంలో కమ్యూనికేషన్ విభాగంలో హోమ్ గార్డుగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల టి.విజయరాజు( హెచ్.జి 85) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు తోడుగా నిలిచేందుకు జిల్లాలోని హోమ్ గార్డులందరూ ముందుకు వచ్చారు. స్వచ్ఛందంగా ఒకరోజు వేతనాన్ని వితరణగా ఇచ్చి పోగు చేసి రూ. 4,14,640 సేకరించారు. ఈ ఆర్థిక సాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి చేతుల మీదుగా రూ. 4,14,640 చెక్కును ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్న టి.జయరాజు కుటుంబానికి అందచేశారు. ఈ సందర్భంగా హోమ్ గార్డుల ఐకమత్యాన్ని, వారి గొప్ప మనసును జిల్లా ఎస్.పి గారు ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ పొందిన హోమ్ గార్డు విజయరాజు కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీశైల రెడ్డి పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.

# బన్నూరు గ్రామం నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి

**విద్యార్థులు బస్ పాసులు కట్టిన సరైన సౌకర్యం లేకపోవడం దురదృష్టకరం.**

**విద్యార్థుల సమస్యలపై ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం.**

**స్థానిక ఆర్టిసి డిపో అధికారి వినతి పత్రం సమర్పించడం జరిగింది.**



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 4** ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తిరుమలేష్ మాట్లాడుతూ చదువుకోడానికి వస్తున్న విద్యార్థులకు బస్ పాసులు కట్టించుకోని విద్యార్థులకు సరైన సకాలంలో బస్సు సౌకర్యం లేక పోవడం చాలా దారుణం విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతిరోజు కళాశాలకు సరైన సకాలంలో వెళ్లలేక ఆర్టీసీ అధికారులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి అయినా కూడా అధికారులు ఏమాత్రం కూడా విద్యార్థుల సమస్యలు పట్టించుకోక విద్యార్థుల ఇబ్బందులు అర్థం చేసుకోలేక పోతున్నారు.పల్లె గ్రామాలను నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలని ఈ సందరరేగా అధికారులకు తెలియజేస్తున్నాం లేనే లేనియెడల పెద్ద ఎత్తున ఆర్టీసీ డిపో ముందు ఉద్యమాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రాజేష్ , మల్లి, స్వామి సమర్థ, జగదీష్ పాల్గొన్నారు.

# ఆర్టీఈ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు.**



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 4** ఈరోజు ఉదయం ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ స్థానిక కార్యాలయంలో ఆదోని పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఈ సందరరేగా రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం 2009 అమలకు ఆర్ టి ఈ, విద్యార్థుల సమస్యలను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం అయినది.గత మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు చెల్లించడంతో పాటు, ప్రభుత్వం విద్యాసంస్థలకు ఇస్తున్న ఫీజును 25000 రూపాయలకి పెంచాలని, ఆర్టీఈ విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తింపజేయాలని, మార్కులు%--%హాజరు పర్యవేక్షణను మండల విద్యా శాఖ అధికారులు చేపట్టాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తాలూకా గౌరవ సలహాదారులు బండారి రాజేశ్వరరావు, పట్టణ గౌరవ సలహాదారులు నల్లారెడ్డి, జాయింట్ సెక్రెటరీ బి.చిన్నఈరప్ప, పగడాల కిరణ్ కుమార్, బెస్త కత్తి ప్రసాద్, పగడాల అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నేతలు...

## కేసీఆర్ పై సిబిఐ విచారణ రద్దు చేయాలి రైతులకు యూరియా ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం దిగుపోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



**భూపాలపల్లి సెప్టెంబర్ 04 పల్లె వెలుగు ప్రతినిధి:** రైతులు పడుతున్న బాధలు చూడలేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం,రైతు బాంధవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ చిత్రాన్ని తన రాజకీయ నైపుణ్యంతో అన్ని వర్గాల పేద ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా తన మార్క్ పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుంచిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాళేశ్వరం ప్రాజెక్ట్ పై అవినీతి ఆరోపణలు చేస్తూ సిబిఐ విచారణకు ఆదేశించిన రేవంత్ రెడ్డి కుట్రపూరిత రాజకీయ ధోరణి నిరసిస్తూ గురువారం టేకుమట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.బిఆర్ఎస్ నేతలతో కలిసి రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం కేసీఆర్ పై సిబిఐ విచారణ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రహదారికి దూరంగా డంఫ్ నీటి నిలువలపై పిచ్చి కారి : ఈవో అశ్విని కుమార్



**శిరివెళ్ళ - పల్లె వెలుగు** : మండల కేంద్రంలోని తగ్గ బజారు కాపు కాలనీ తదితర ఏరియాలలో వర్షపు నీటి నిలువలపై రసాయనిక మందు పిచికారి చేసి దోమల నిర్మూలనకు క ృషి చేసినట్లు శిరివెళ్ళ మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. రుద్రవరం రహదారి ప్రక్కన ఉన్నటువంటి డంప్ యార్డులో ఇటీవల గాలివాన బిబస్తానికి డంపులో ఉన్నటువంటి వేస్టేజీ చెత్తాచెదారం పేపర్లు రహదారికి దగ్గరగా రాగా వాటిని జెసిబి సహాయంతో ప్రజలకు ప్రయాణికులకు సౌకర్యం కలగకుండా దూరంగా తరలించినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఒకవైపు శానిటేషన్ పనులు ముమ్మరం చేస్తూనే మరోవైపు పరిసరాల పరిశుభ్రతకు నిరంతరం క ృషి చేస్తున్నామని ఈవో పేర్కొన్నారు.

# పులచింత గ్రామం బండేగురు మఠం పీఠాధిపతుల స్వాముల వారికి

**దేశాయ్ గురు రాజ్ బిజెపి నాయకులు నివాళులు**



**నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 5** నందవరం మండలంలో పూల చింత గ్రామంలో పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ బండే గురు మఠం పీఠాధిపతులు వారైన శ్రీశ్రీశ్రీ జయశంకర స్వామి వారి పార్థివ దేహానికి గురురాజ్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దేశాయ్ ఇలాంటి మహోన్నతమైన పీఠాధిపతులు ఇక మనకి లేరు అనే వాస్తవాలను ప్రజలు జీరి?ంచుకోలేక పోతున్నారు అని విచారం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రంలో మాజీ సర్పంచు రామన్న గౌడు , బిజెపి నాయకులు కె శివ, బిజెపి మైనారిటి నాయకుడు బైలుప్పల సుభాన్ , అబ్దుల్, దండు వీరేశ, తలమారి నాగరాజు, చాకలి హనుమన్న, చాకలి వీరేశ, చాకలి ఉరుకుంద, మినల్లా, గని, కాసిం, టైలర్ దానిలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీ కే యూరియా - ఆర్ ఎస్ కే లో ఈ క్రాప్ట్

## రైతులకు సూచనలు వ్యాపారులకు ఆదేశాలు మండల వ్యవసాయ అధికారి ఏవో సుధాకర్



**శిరివెళ్ళ- పల్లె వెలుగు:** అన్నదాతలకు అవసరమైనటువంటి యూరియాను ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని ఫర్టిలైజర్ డీలర్లకు అలాగే పంటల సాగు చేసిన ప్రతి అన్నదాత ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ వ్యాపారులను ఆదేశిస్తూ రైతులకు సూచనలు ఇచ్చారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఫెర్టిలైజర్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా మండల వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా రాబోతున్నదని, ఎవరూ ఆందోళన చెందా ల్సిన పనిలేదన్నారు. ఫర్టిలెజర్ డీలర్లు షాపుల వద్ద స్టాక్ బోర్డులు పెట్టాలని రోజువారీగా అప్డేట్ చేయాలని సూచించారు. యూరియాను రైతులు పంటకు తగిన పోతాదులో వినియోగించారని యూరియా అధిక వినియోగం వల్ల అనర్థాలు తలెత్తే అవకాశం ఉందన్నారు కాంప్లెక్స్ ఎరువులు సైతం పంటకు వాడుతూ అధిక దిగుబడులు సాధించాలని ఆయన అన్నారు డీలర్లు ఎంఆర్పి ధరలకు మించి యూరియాను ఇతర కాంప్లెక్స్ ఎరువులను విక్రయించినట్లు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు

# గ్రామాల్లో స్వామిత్వ సర్వే పకడ్బందీగా నిర్వహించండి..



**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల** గడివేముల మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామాల్లో స్వమిత్ర సర్వే గురించి మండల తాసిల్దార్ వెంకటరమణ ఎంపీడీవో వాసుదేవ గుప్తా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వీఆర్వోలు డిజిటల్ అసిస్టెంట్ సిబ్బంది కి నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామల్లో డ్రోన్, శాటిలైట్ సర్వే కూడా నిర్వహించి ఆన్లైన్ చేసి గ్రామసభల ద్వారా ఇంటి యజమానులకు హక్కు పత్రాలు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ సర్వేలో గ ృహ యజమానుల పూర్తి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు పకడ్బందీగా నిర్వహించి ఎలాంటి అవకతలకు జరగకుండా లబ్ధిదారులు సర్వే పూర్తిగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ మరియు వీఆర్వోలు, గ్రామ సచివాలయ డిజిటల్ సిబ్బంది పాల్గొన్నారు..

# ఉచిత బస్సు ప్రయాణం సరే !!.. పురుషుల మాటేమిటి...?

**ప్రకటించిన సర్వీస్ బస్సులలోనే ప్రయాణం**
**సీట్ల కోసం సిగపట్లు పట్టుకుంటున్న మహిళలు**
**మహిళలు బంగారు ఆభరణాలు జాగ్రత్త**
**సీట్ల కోసం పురుషులపై దాడులు**
**కర?కటోరమైన బూతులతో తిట్ల దండకం**
**బస్సులలో జల్దీ ఫైవ్ హౌసీలు ఆడుకుంటున్న మహిళలు**
**చిన్నారులు వృద్ధులు దివ్యాంగులు బస్సు ఎక్కలేని పరిస్థితి**
**డబ్బులు చెల్లించి టికెట్ తీసుకున్న నిలబడే ప్రయాణం**
**వాపోతున్న పురుషులు**
**పురుషులను గౌరవించడం మన సాంప్రదాయం**
**వారికి కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం**
**పురుషులకు ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్**

**జమ్మలమడుగు సెప్టెంబర్ 4 పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ వాగ్దానాల అమలులో భాగంగా గత నెల ఆగస్టు 15 నుండి మహిళలకు స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది. అంత వరకు బాగానే ఉంది. స్త్రీ శక్తి పథకానికి మహిళల నుండి విశేష స్పందన లభిస్తోంది. కాగా పురుషుల పరిస్థితే దయనీయంగా మారింది.గతంలో ఆర్.టి.సి బస్సుల్లో 60 శాతం పురుషులకు 40 శాతం మహిళలకు కేటాయించేవారు. కానీ ఉచిత బస్సు పథకంతో మహిళలు నూరుశాతం సీట్లను ఆక్రమించడంతో పురుషులకు సీట్లు లేకుండా పోయాయి.

**పురుషులకు ప్రత్యేక బస్సులు నడపాలి:** ఉచిత బస్సు పథకం వల్ల పురుషులు బస్సు లలో టికెట్లు కొనుగోలు చేస్తున్నప్పటికీ తాము నించునే గమ్యస్థానాలకు వెళ్ళవలసి వస్తోందని పురుష ప్రయాణీకులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో తమకు ప్రత్యేక బస్సులు కేటాయించాలని పురుష ప్రయాణీకులు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రకటించిన సర్వేసులలోనే ఉచిత ప్రయాణం :** మహిళలు ప్రభుత్వం ప్రకటించిన పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్,సిటీ ఆర్డనరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ లలో మాత్రమే ఉచితంగా ప్రయాణించాలి. అంతేకాని నాన్ స్టాప్, అంతర రాష్ట్ర, సర్వీసులు, కాంట్రాక్టు బస్సులు, ప్యాకేజీ టూర్లు, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఇంద్ర, గరుడ, అమరావతి, తదితర ఎ. సి బస్సు లలో ప్రయాణించడానికి వీలులేదు.



**సీట్ల కోసం మహిళల సిగపట్లు :** ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన నాటి నుండి మహిళలు బస్సు లలో సీట్లకోసం సిగపట్లు పడుతున్నారు. ఉచిత బస్సురాగానే కొందరు మహిళలు ముందుగా బస్సు ఎక్కి తమ వారికోసం సీట్లలో కర్చీఫ్ లు వేస్తున్నారు. ఈ విషయం లోనే మహిళల మధ్య కొట్లాటలు, తిట్ల పురాణాలు, సిగపట్లు పడుతున్నారు.

**మహిళలలూ బంగారు ఆభరణాలు జాగ్రత్త :** ఒంటరి మహిళలే లక్ష్యంగా ఇప్పటివరకు మహిళల మెడ నుండి బంగారు ఆభరణాలను దొంగలు వాహనాలపై వచ్చి ఇతర మార్గాలలో అపహరించుకొని పోయేవారు. కానీ ఉచిత బస్సు పథకం లో భాగంగా బస్సు ఎక్కే రద్దీ సమయంలో బంగారు ఆభరణాలు అపహరించే అవకాశాలు ఎక్కువగా ఉంది. ఈ విషయంలో వందలు విలువచేసే బస్సు ప్రయాణం కోసం కక్కుర్తి పడితే లక్షలాది రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలు పోయే అవకాశం ఉంది. దీనినే మన పెద్దలు సంచి లాభం చిల్లు కూడతీసిందంటారు.

**సీట్ల కోసం పురుషులపై దాడులు..**

ఉచిత బస్సు పథకం లో భాగంగా సీట్ల కోసం మహిళలు పురుషులపై దాడులకు దిగుతున్నారు. అంతే కాకుండా కర? కఠోరమైన బూతు తిట్ల దండకాలతో మహిళలు పురుషుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. ఇందుకు ఉదాహరణ గా బొబ్బిలి నుండి విశాఖపట్నం వస్తున్న మహిళ, ఒక పురుషుని పట్ల సీటుకోసం ప్రవర్తించిన తీరు, కర? కఠోరమైన బూతు తిట్ల పురాణంతో, తోటి మహిళలలే కాకుండా బస్సులో ప్రయాణిస్తున్న ప్రతి ఒక్క ప్రయాణీకుడుతో పాటు, ముఖ్యంగా పురుష ప్రయాణీకులను తీవ్రంగా కలిచివేసి ఆలోచింప చేసింది.

**బస్సులలో జల్దీ ఫైవ్ లు, హౌసీలు ఆడుకుంటున్న మహిళలు**

బస్సు ఎక్కిన తర్వాత ఆధార్ కార్డు, లేదా ఇతర గుర్తింపు కార్డు చూపించి, బస్సు ఎక్కడ దాకా వెళితే అక్కడ దాకా కొంతమంది మహిళలు ప్రయాణిస్తూ , కాలక్షేపానికి బస్సు లలో జల్దీ ఫైవ్ లు, హౌసీలు, వీడియో గేమ్ లు ఆడుకుంటున్నారు.

**చిన్నారులు, వ ృద్ధులు, దివ్యాంగులు బస్సు ఎక్కలేని పరిస్థితి:** ఉచిత బస్సు పథకంలో భాగంగా బస్సు ఎక్కేయందుకు మహిళలు తీవ్రంగా పోటీ పడుతుండటంతో ముఖ్యంగా చిన్నారులు, వ ృద్ధులు, దివ్యాంగులు బస్సు ఎక్కలేక నానా పాట్లు పడుతున్నారు.

**డబ్బులు చెల్లించి టిక్కెట్ తీసుకున్నా నిలబడే ప్రయాణం:** ఉచిత బస్సు పథకంలో భాగంగా మహిళలు తాము కోరుకున్న ప్రాంతానికి దర్జాగా సీట్లలో కూర్చుని ప్రయాణం చేస్తున్నారు. కానీ అదే సమయంలో పురుష ప్రయాణీకులు డబ్బులు చెల్లించి టికెట్ తీసుకున్నా నిలబడే ప్రయాణించవలసి వస్తోందని ఆవేదన చెందుతున్నారు.

**పురుషులను గౌరవించడం మన సాంప్రదాయం...**
**వారికి కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం....**

ఇంతవరకు ఆర్.టి.సి బస్సులల్లో మహిళలను గౌరవించడం మన సాంప్రదాయం... వారికి కేటాయించిన సీట్లలో వారినే కూర్చో నిద్దాం... అని వ్రాసి ఉండేది. అప్పుడు మహిళలు వారికి కేటాయించిన సీట్లలో వారు కూర్చొని పురుషుల స్త్రీల సీట్లలో కూడా కూర్చునేవారు. కానీ రోజులు మారాయి. ఉచిత బస్సు పథకం అమలయ్యింది. బస్సు మొత్తం మహిళలలే కూర్చుంటున్నారు. పురుషులకు అరకొరగా సీట్లు మాత్రమే లభిస్తున్నాయి. అందువల్ల బస్సులలో నూతనంగా పురుషులను గౌరవించడం మన సాంప్రదాయం.. వారికి కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం అని వ్రాయవలసి ఉంటుంది.

## కొడవటంచ ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

**- ఆలయంలో జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే జీఎస్సార్..**
**- ఆలయ పున:ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానన్న ఎమ్మెల్యే..**
**- అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం..**



**భూపాలపల్లి సెప్టెంబర్ 04 పల్లె వెలుగు ప్రతినిధి:** కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న వివిధ అభివ ృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు, గుత్తేదార్లకు సూచించారు.గురువారం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలోని వేడుకల మందిరంలో ఆలయ చైర్మన్,భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్,దేవాదాయశాఖ,పీఆర్, ఆర్ అండ్ బీ, టూరిజం, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈలు, డీఈలు, ఏఈలు మరియు రేగొండ ఎమ్మార్వో, ఎంపీడీవో, గుత్తేదారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంనకు ముందు ఎమ్మెల్యే బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో ఆలయంలో జరుగుతున్న వివిధ పనుల పురోగతిపై అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గరగేుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్ధమండపం, ఆర్చి తదితర పనులపై రివ్యూలో చర్చ జరిపారు. అదేవిధంగా, మరో మూడు నాలుగు నెలల్లోపు అన్ని పనులు పూర్తయితే ఆలయ పున:ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. దాదాపు వంద ఏళ్ల కిందట స్వామివారికి ఆలయాన్ని నిర్మించారని, ఆలయాన్ని పట్టించుకునే నాథులు లేక ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.12.15 కోట్లతో ఆలయంలో అభివ ృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ప్రధానంగా విమాన గోపురం అర్ధ మండపం, మహా మండపం పునర్నిర్మాణానికి రూ.3.77 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అద్దాల మండపం కోసం రూ.5 లక్షలు, అల్వార్ నిలయానికి రూ.1.10 లక్షలు, పాకశాల భవనానికి రూ.7.5 లక్షలు, క్యూలైన్ల నిర్మాణానికి రూ.30 లక్షలు, అన్నదాన సంత్రానికి రూ.40 లక్షలు, ఆలయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.15 లక్షలు, భక్తుల బస కోసం రూ.5.5 లక్షలు, రూ.50 లక్షలతో చుట్టూ కాంపౌండ్, తాగునీటి ట్యాంక్ కోసం రూ.30 లక్షలు, ఈవో, ఇతర అధికారుల ఆఫీస్ కోసం రూ.50 లక్షలు, అర్చకుల వసతి గ ృహాలకు రూ.50 లక్షలతో ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గణపురం మండలం బుద్దారం గ్రామం నుండి కొడవటంచ గ్రామం వరకు నిర్మాణంలో ఉన్న రెండు వరుసల రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. రేగొండ పోలీస్ స్టేషన్ వద్ద అసంపూర్తిగా ఉన్న ఆర్చి పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ఆర్చిని ప్రారంభించబోతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# 7 న చంద్రగ్రహణం...!!

**మేష రాశి వారికి ధనలాభం**
**సింహ, కన్యా రాశి వారికి కష్టాలు**
**కుంభ రాశి వారు గ్రహణాన్ని చూడకూడదు**

**మైలవరం సెప్టెంబర్ 4 పల్లె వెలుగు** సంపూర్ణ చంద్రగ్రహణం ఈ నెల 7వ తేదీ భాద్రపదశుక్లపూరి?మ ఆదివారం సంభవిస్తుంది. రాహుగ్రస్త సంపూర?చంద్రగ్రహణం. ఈగ్రహణం భారతదేశమంతటా కన్పించును. స్పర్శకాలము రాత్రి 9.49గంటలకు ఉన్మీలన కాలము రాత్రి 10.59గంటలకు, మధ్యకాలము రాత్రి 11.41గంటలకు నిమీలనకాలము రాత్రి 12.22 గంటలకు మోక్షకాలము రాత్రి 1.29 గంటలకు గ్రహణపుణ్యకాలము 3 గంటల 39 నిముషములు.

**బింబదర్శనకాలము 1 గంట 23 నిముషములు** ఉత్తరగోళం, అపసవ్యగ్రహణం, రాహుగ్రస్తం, పింగళవర?ం, తూర్పు ఈశాన్యంరాధ నక్షత్రంలో స్పర్శయు, తూర్పు ఆగ్నేయములోనిమీలనము, దక్షిణ నైఋతిలో ఉన్మీలనము. పశ్చిమ నైఋతి పశ్చిమాసన్నమున ముగింపు కలుగును. ఈ గ్రహణం శతభిషలు, 4 పొడవైన నక్షత్రం, పూర్వాభాద్ర నక్షత్రములందు సంభవించుట వలన శతభిషం,బాల ఎత్తు పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు, కుంభరాశివారు ఈగ్రహణం చూడకూడదు. నిత్యభోజన ప్రత్యాబ్దిక నిర?యము పూరి?మకు సంబంధించిన ఆబ్దికం 7వ తేదీ మధ్యాహ్నం 1.30గంటల లోపు నిర్వర్తించవలెను. ఈరోజు రాత్రి భోజనం చేయరాదు. యధావిధిగా ప్రశాంతంగా నిద్రపోవలెను.

**గర్భిణీ స్త్రీలు :** యధావిధిగా ప్రశాంతంగా నిద్రపోవలెను.

**దేవాలయములు :** ఏ ఆగమశాస్త్ర గ్రంథములందు దేవాలయములు మూసి యాగకాలు వేయాలని చెప్పలేదు. కాని ఆచారంగా సంప్రదాయంగా వస్తున్నందున మూసి వేస్తున్నారు. గాన నివేదన అనంతరం మూసివేసి మరునాడు ఉదయం యధావిధిగా దేవాలయములు తెరువవలెను.

**12 రాశుల వారికి గ్రహణ ఫలములు :** మేషం వారికి ధనలాభం. వ ృషభం వారికి వ్యథ. మిధునం వారికి చింత, కర్కాటకంవారికి సౌఖ్యం. సింహం కన్య రాశుల వారికి కష్టాలు. వ ృశ్చికం వారికి సౌఖ్యం. ధనుస్సు వారికి లాభం.మకరం వారికి వ్యయం. కుంభం వారికి ఘాతం. మీనం వారికి హానికరమైన ఫలాలు ఉంటాయి. వ్యక్తిగత జాతకం ప్రకారం నడుస్తున్న దశా కాల ఫలాలను దీనికి



అనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి... ఈ సమయంలో చేసే ధ్యానం ద్వారా అత్యంత ఆరోగ్య ప్రయోజనం ఉంటుంది కాబట్టి ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకోవాలి. దైవ సంబంధమైన స్తోత్రాలను పఠించినా సంకల్పం సిద్ధిస్తుంది

## భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో వినాయకుడి పూజాలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి సెప్టెంబర్ 04 పల్లె వెలుగు ప్రతినిధి:** భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వినాయక చవితి సందర్భంగా గణేశుడి పూజా కార్యక్రమం నిర్వహించబడింది.జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ పాల్గొని భగవంతుని ఆశీర్వాదాలు పొందారు.పూజా కార్యక్రమం అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణపతి నవరాత్రి ప్రారంభమవుతున్న సందరరేగా అందరూ సమష్టిగా శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాలో శాంతి, సౌభ్రాత ృత్వం నెలకొనాలని ప్రార్థించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ఇలాంటి పండుగలు పోలీసు సిబ్బందికి ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగించడంతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో డిఎస్పి సంపత్ రావు,సిఐ నరేష్,ఎస్ఐ సాంబమూర్తి, ఎస్ఐ రమేష్, సిబ్బంది అందరూ పాల్గొని పూజలో భాగస్వాములయ్యారు.



## ప్రాధాన్యత కలిగిన రంగాలకు డిఎంఎఫ్టి నిధులు సమర్థవంతంగా వినియోగించుకోవాలి :జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి సెప్టెంబర్ 04 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా ప్రజల అభివ ృద్ధి,సంక్షేమం కోసం జిల్లా మినరల్ డవలప్మెంట్ నిధులు సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలోని కానారేన్స్ హాల్ లో పలు శాఖల జిల్లా స్థాయి అధికారులతో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో డిఎంఎఫ్టి మేనేజింగ్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత కలిగిన రంగాలకు డిఎంఎఫ్టి నిధులు సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని అన్నారు.పారిశ్రామికీకరణ వల్ల ప్రభావితం అవుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలైన ఆరోగ్యం, విద్య, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలను ప్రధానంగా ద ృష్టిలో ఉంచుకుని నిధులు వినియోగించాలని తెలిపారు.ప్రభావిత ప్రాంతాల్లో



ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి,పారదర్శకతతో అమలు చేయాలని సూచించారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి డి.ఎం.ఎఫ్.టి మేనేజింగ్ కమిటి సమావేశాలు నిర్వహించాలని

అలాగే, ఇప్పటికే మంజూరైన పనుల పురోగతిని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అధికారు లను ఆదేశించారు. నిధుల వినియోగంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి,రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,సీపీఓ బాబూరావు,మైనింగ్,సంక్షేమ, వ్యవసాయ,విద్యా,వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలి.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 4** సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మండలంలోని చిన్నకంబలూరు సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందరరేగా సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్, అలాగే అన్ని సర్వేలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరము సిబ్బందితో సమీక్ష నిర్వహించి గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు పారిశుద్ధ్యం లోపించకుండా చూసుకోవాలని సూచనలు ఇచ్చారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్య వహిస్తే చర్యలు తప్పన్నారు. ఆమె వెంట వీఆర్వో వెంకటనారాయణ, కార్యదర్శి అరవింద నాయక్ సచివాల సిబ్బంది ఉన్నారు.

# సింగరేణిలోని నాలుగు గనులకు జాతీయస్థాయిలో

# ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన సీఎండీ బలరామ్**

**చక్కని పనితీరుతో మరిన్ని అవార్డులు సాధించాలని పిలుపునిచ్చిన సీఎండీ**

భూపాలపల్లి సెప్టెంబర్ 04 పల్లె వెలుగు ప్రతినిధి :పర్యావరణ హిత చర్యలు,సంక్షేమం,సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది.గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి-1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగరగేనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని , ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు.ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు,నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు,పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది.జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు.ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం. ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై ఛైర్మన్ మరియు ఎండీ




ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగు ను అందుకోవటం విశేషం. 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా.. ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషం. అని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు

# విద్యారంగ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి






**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**

మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 4, పల్లె వెలుగు ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ ఏర్పాటు కొరకు మండల తహసిల్దార్ జ్యోత్స్న తో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య వ్యవస్థ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో ఎస్.టి. సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం తాండూర్ మండల కేంద్రంలో వినాయక నిమజ్జనానికి పెద్ద చెరువు ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ జ్యోత్స్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. వినాయక శోభాయాత్ర అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం ప్రాంతంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. తాండూర్ మండల కేంద్రంలోని ఐ.బి. ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మండలిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిమజ్జన ప్రాంతంలో లైట్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండళ్లు రిజిస్ట్రేషన్ అయిన ప్రకారం ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులకు తావు లేకుండా రూట్ మ్యాప్ సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. మండళ్ల నిర్వాహకులు మార్గదర్శకాలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వినాయక నిమజ్జనంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి :జిల్లా కలెక్టర్



భూపాలపల్లి సెప్టెంబర్ 04 పల్లె వెలుగు ప్రతినిధి: వినాయక నిమజ్జనంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం జరుగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం అధికారులతో టెలి కానారేన్స్ నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. 9 రోజుల పాటు ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకున్నారని అన్నారు.నిమజ్జన కార్యక్రమంలో ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు.వినాయక నిమజ్జనం వేళ నిర్వాహకులు, భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.నిమజ్జనం చేసేవారు వినాయకుడిని వాహనంలో ఎక్కించేటప్పుడు, నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని లేనిచో ప్రమాదాలు జరగడానికి అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు.వినాయక నిమజ్జన సమయంలో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు చెరువు వద్ద జాగ్రత్తలు వహించి దూరంగా ఉండాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, విగ్రహాలు విద్యుత్ కు తాకకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు.అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆయన తెలియజేశారు.నిర్దేశించిన ప్రాంతంలో మాత్రమే విగ్రహాలు నిమజ్జనం చేయాలన్నారు.నిమజ్జనానికి చిన్నారులను తీసుకెళ్లొద్దని,పరిమిత సంఖ్యలో మాత్రమే సంఖ్యలో అనుమతించాలని, మద్యం సేవించి వెళ్లరాదని సూచించారు.సరదా మాటున ప్రమాదాలకు గురికావొద్దని అది తీరని బాధను మిగుల్చుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## వర్షాలు,వరదల వల్ల దెబ్బతిన్న రహదారులు మరమ్మత్తులు చేయాలి :జిల్లా కలెక్టర్



భూపాలపల్లి సెప్టెంబర్ 04 పల్లె వెలుగు ప్రతినిధి: వర్షాలు,వరదల వల్ల దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు తక్షణమే చేపట్టి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో వర్షాలు,వరదల కారణంగా కలిగిన నష్టాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారులు మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. దెబ్బతిన్న వనరుల పునరుద్ధరణకు విభాగాలవారీగా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో వేగంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.జిల్లాలో వర్షాలు,వరదల ప్రభావం వల్ల నష్టపరిహార పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి,మిషన్ భగీరథ ఈఈ శ్వేత,పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్వీ విద్యాలయం విద్యార్థులకు నవోదయ సీట్లు

**పాఠశాల కరస్పాండెంట్ మరియు , హెచ్ఎం మోరే రవీందర్ రెడ్డి**





మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్04 మొగుళ్ళపల్లి మండలంలోని పర్ల పల్లి ఎస్వీ విద్యాలయం లో వడిజ మనస్విని మరియు గొర్రె నాగ తన్విత ఏడవ తరగతిలో నవోదయ సీట్లు పొందినట్టు పాఠశాల కరస్పాండెంట్ %ఢ% హెచ్ఎం మోరే రవీందర్ రెడ్డి డైరెక్టర్ గుండారపు రాజు తెలిపారు అదేవిధంగా ప్రతి సంవత్సరం వివిధ గురుకులాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అత్యధిక సీటు సాధిస్తూ ఈ సంవత్సరం 38 మంది విద్యార్థులకు గాను 38 మందికి గురుకుల సీటు సాధించి 100 % సాధించడం జరిగిందని అదేవిధంగా నవోదయలో 2023 - 2024లో ఐదో తరగతిలో నవోదయ ఎగ్జామ్ రాసి ఇప్పుడు ఏడో తరగతిలో సీట్లు సాధించినట్లు రవీందర్ రెడ్డి రాజులు తెలిపారు వారు మాట్లాడుతూ పాఠశాల 2002లో స్థాపించి ఉత్తమ విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థులను అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాలలో చదివిన విద్యార్థులు డాక్టర్లుగా ఇంజనీర్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పోలీస్ శాఖలో రెవిన్యూ శాఖలో అనేక ప్రభుత్వ ఉద్యోగాల్లో పాఠశాల చదివిన విద్యార్థిని విద్యార్థులు గర్వకారణమని రవీందర్ రెడ్డి అన్నారు పాఠశాల ఉపాధ్యాయులు మ్యాదరవేణి అశోక్ మాము నూరి రమేష్ ఉడుత నాగలక్ష్మి వడిజసంధ్య గుండారపు ప్రణీత శ్రీలత ప్రవళిక సాయి శంకర్ మౌనిక సరిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు పాఠశాల అభివృద్ధి కోసం సహకరించిన పోషక మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రతాపగిరి కొండలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలు సిద్ధం :జిల్లా కలెక్టర్




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం కాటారం మండలంలోని ప్రతాపగిరి కొండలను ఎస్పీ కిరణ్ ఖరే,జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందరరేగా కలెక్టర్ బృందంతో కలిసి సుమారు 6 కిలోమీటర్లు నడిచి కొండ చివరి ప్రాంతాల వరకు వెళ్లి పరిశీలించారు. ప్రతాపగిరి కొండలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.అలాగే పర్యావరణ పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి అవకాశాలు, సహజ సంపదల సంరక్షణ అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. కొండ ప్రాంతాలలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు అటవీ శాఖ ఇతర శాఖల అధికారు లతో సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతుల ఏర్పాటుపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రకృతి సంపదను కాపాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రతాపగిరి కొండలను జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రముగా మార్చేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.



# వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి.






## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 4, పల్లె వెలుగు** వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా శోభయాత్ర నిర్వహించే రూట్ మాప్, ఇతర ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి. సి. పి, ఎ. భాస్కర్, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ, పోలీస్, రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, భద్రత ద ృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అనంతరం రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్, మంచిర్యాల డి సి పి, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు లతో కలిసి జైపూర్ మండలం ఇందారం సమీపంలోని గోదావరి వంతెన పై నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వినాయక శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేయాలి.. వినతి పత్రం అందజేత



**మాడ్గుల సెప్టెంబర్ 4 పల్లె వెలుగు దినపత్రిక :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేయాలని కోరుతూ గురువారం మాడ్గుల మాజీ జెడ్పీటీసీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి వినతి పత్రం సమర్పించారు. గతంలో తనను జనరల్ స్థానంలో ప్రజలు ఆదరించి మంచి మెజార్టీతో జెడ్పీటీసీ గా గెలిచిన తన ప్రత్యర్థులు వేసిన కేసులతో కోర్టుల చుట్టూ తిరగడంతో ప్రజలకు సేవ చేయకుండానే తన పదవీకాలం ముగిసినట్లు చెప్పారు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముగ్గురు పిల్లల నిబంధనలు ఎత్తివేసినట్లు గుర్తు చేశారు. శాసనమండలిలో తన వాని వినిపించి ముగ్గురు పిల్లల నిబంధనను ప్రభుత్వం ఎత్తివేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ధరావత్ అభిమాన్ గాంధీ నాయక్, పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు మెగా హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోండి.



**నాగర్ కర్నూల్ జిల్లా ,సెప్టెంబర్ 04, ( పల్లె వెలుగు దినపత్రిక)** సమాజం కోసం అనునిత్యం పాటు పడుతున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కోసం యశోద ఆసుపత్రి వారి సంపూర? సహకారంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయు ) ఆధ్వర్యంలో ఈనెల 10న నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును జర్నలిస్టు కుటుంబాలందరూ యూనియన్లకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.విజయ్ కుమార్, సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఉరుకుల పరుగుల నిత్య జీవితంలో వారి ఆరోగ్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తించి టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ ఉచితంగా మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించాలని తలపెట్టినట్లు తెలిపారు. అందుకు యశోద ఆసుపత్రి మలక్ పేట బ్రాంచ్ వారిచే రక్త, మూత్ర పరీక్షలు, గుండె పరీక్షలు, ఈసిజీ, టుడిఈకో, ఎముకల్లోని కాల్షియం ( బిఎండి) వంటి వాటికి ఉచితంగా టెస్టులు జరిపి గైనకాలజిస్ట్ స్త్రీల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్, గుండె సంబంధిత వైద్యులు, న్యూరాలజీ, ఎముకల వైద్య నిపుణులతో ఉచిత మందులు ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర కమిటీ ముఖ్యులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపును యూనియన్లకు అతీతంగా జిల్లాలోని జర్నలిస్టు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు టియూడబ్ల్యూజే ఐజేయు పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్ (9704575988) ను సంప్రదించాలని కోరారు. వారితోపాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యామ్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షులు వెంకటస్వామి, తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి, పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్ ఉన్నారు.

## పెద్దపల్లి పార్లమెంటు పరిధి లోని వివిధ రైల్వే స్టేషన్లలో పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్ల నిలుపుదలకు కృషి చేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ




**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 4, పల్లె వెలుగు** పెద్దపల్లి పార్లమెంటు పరిధి లోని రామగుండం, పెద్దపల్లి, బెల్లంపల్లి రైల్వే స్టేషన్లలో పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్ళ నిలుపుదలకు క ృషి చేసిన ఎంపీ గడ్డం వంశీక ృష? కి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేసిన పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు. ఇటీవలే మంచిర్యాల రైల్వే స్టేషనులో వందే భారత్ రైలు నిలుపుదలకు క ృషి చేసిన ఎంపీ ఒకవైపు అభివ ృద్ధి, సంక్షేమంలో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తూనే మరోవైపు ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు క ృషి చేస్తున్న యువ నాయకుని సేవలను పలువురు అభినందిస్తూ, ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా పి. సుదర్శన్ ఎంపిక



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 4 పల్లె వెలుగు** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా రుద్రవరం మండలం, ఆర్. నాగులవరం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో పనిచేస్తున్న పి. సుదర్శన్ ఎంపికయ్యారు. గత 24 సంవత్సరాలుగా విద్యారంగంలో ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేశారు. బోధనతో పాటు విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించడం, పాఠశాల అభివ ృద్ధికి క ృషి చేయడం, అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సుదర్శన్ తనదైన శైలిని ప్రదర్శించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారులు ఆయనను మెమొంటో, ప్రశంసా పత్రంతో సత్కరించనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనందుకు పలువురు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఆయనకు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులతో టీచర్లూ భోజనం!

### ఫుడ్ పాయిజన్ సమస్యకు ఇదే పరిష్కారమన్న హైకోర్టు
### వారు నాణ్యతపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటారని వ్యాఖ్య
### విద్యార్థులు స్కూల్ పనుల్లో భాగస్వాములైతే తప్పేంటి?
### తాను కూడా చిన్నప్పుడు పాఠశాలలో పనులు చేసినట్లు సిజే వెల్లడి

**మహబూబునగర్ సెప్టెంబర్5(పల్లె వెలుగు దినపత్రిక)** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకుల పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలోపాఠశాలల్లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు అక్కడే భోజనం చేసే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది.ఫుడ్ పాయిజన్ (కలుషితాహారం)ఘటనల సమస్యను ఇది పరిష్కరిస్తుందని అభిప్రాయపడింది. నాణ్యతపై వారు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించింది.ప్రతీ స్కూల్ విద్యార్థికి ఎంత మొత్తంలో ఆహారం ఇస్తారు? ఏమేమి ఇస్తారు?ఎలా అందిస్తారు? న్యూట్రిషన్ ఎలా లెక్కిస్తారు?..ఇలా పూర్తి వివరాలతో స్థాయి నివేదికను అందజేయాలని ఆదేశించింది. శ్రమను గౌరవించే గుణం అలవడాలంటే ముందు కష్టం తెలియాలని..విద్యార్థులు పాఠశాల పనుల్లో భాగస్వామ్యమైతే తప్పేంటని ప్రశ్నించింది.చిన్నతనం నుంచే వారికి తమ పనులు తాము చేసుకోవడం అలవాటు చేయాలని సూచించింది.ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ ఈ నెల19కి వాయిదా వేసింది.ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని,ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు కమిటీని నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కీతినీడి అఖిల్ శ్రీ గురు తేజ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)దాఖలు చేశారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించిన వివరాలు సమర్పించేలా సర్కార్‌ను ఆదేశించాలని కోరారు.ఈ పిల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్,జస్టిస్ మోహియుద్దీన్ ధర్మాసనం తాజాగా బుధవారం విచారణ చేపట్టిందిప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు.. పిటిషనర్ తరఫున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినించారు. 'రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే సౌకర్యాల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు.చట్టప్రకారం స్వఛమైన పౌష్టికాహారం అందించాలి.కానీ ప్రభుత్వం సరిగా అమలు చేయని కారణంగా విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురువుతున్నారు.ఇదే హైకోర్టు మార్గదర్శకాలు జారీ చేసినా, ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసినా.. ఆహార కల్తీ ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.ప్రిన్సిపాల్ లేదా వార్డెన్..రోజూ కిచెన్, స్టోర్ రూమ్ తనిఖీలు చేయాలి. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలి.ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించేందుకు అనుమతించాలి.కానీ ఇది జరగడం లేదు..'అని చెప్పారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నాం.

అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ..ఫుడ్ పాయిజన్ కారణంగా ఎవరూ చనిపోలేదు.అస్వస్థతకు గురైన విద్యార్థులను ఆస్పత్రిలో చేర్చగా, మరుసటి రోజు డిశ్చార్జ్ అయ్యారు. ఇలాంటి ఘటనల్లో బాధ్యులైన,నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకుంటున్నాం.రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షలకు పైగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భోజనం,టిఫిన్అందిస్తున్నాం.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది.మధ్యాహ్న భోజన నిర్వహణపై కమిటీని ఏర్పాటు చేశాం.ఇందులో కేంద్ర ప్రభుత్వం తరఫున కూడా ఓ సభ్యుడు ఉన్నారు..'అని నివేదించారు. వ్యక్తిగతంగా ఎవరి పనైనా చేస్తేనే తప్పు సీజే జోక్యం చేసుకుని..రోజూ పిల్లలతో టీచర్ కూడా కలిసి అక్కడే భోజనం చేసే ప్రక్రియ చేపడితే ఇలాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉండదనిఅభిప్రాయపడ్డారు.పాఠశాలల్లో విద్యార్థులు పని చేయడం తప్పుకాదని, వ్యక్తిగతంగా ఎవరి పనులైనా చేస్తే మాత్రమే తప్పుబట్టాలన్నారు.తాను కూడా చిన్నప్పుడు పాఠశాలలో పనులు చేశానని గుర్తు చేసుకున్నారు.



# కేసరి సముద్రంలో ఆంధ్ర జాలర్లు..

### నాగర్ కర్నూల్ ప్రాంత చేపలను ఆంధ్ర ప్రాంతానికి అక్రమ తరలింపు.
### పట్టించుకోని అధికారులు.
### నష్టపోతున్న స్థానిక మత్స్యకారులు.



**నాగర్ కర్నూల్ జిల్లా ,సెప్టెంబర్ 04, (పల్లె వెలుగు దినపత్రిక)** నాగర్ కర్నూల్ కేసరి సముద్రం చెరువులో ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొందరు జాలర్లు అక్రమంగా చేపలను పట్టుకుని ఆంధ్రకు తరలిస్తున్నట్లు స్థానిక మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంత మత్స్యకారులకు డబ్బులు ఆశచూపి దళారులు బెస్త వారు అరాస్ పాట పాడి అక్రమంగా చేపలను ఇతర రాష్ట్రాలకు దేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని స్థానిక మత్స్యకారులు పలుమార్లు అధికారులు, కోర్టు ద ృష్టికి తీసుకువెళ్లి పోరాటం చేశారు. చివరికి హైకోర్టు సైతం స్థానిక మత్స్యకారులే చేపలను పట్టుకొని జీవనం కొనసాగించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొంతమంది స్థానిక దళారులు మత్స్యకారులతో సొసైటీ సభ్యులతో చేతులు కలిపి స్థానిక చెరువుల్లోని చేపలను అక్రమంగా పట్టుకొని ఆంధ్ర ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు స్థానిక మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. గురువారం నాగర్ కర్నూల్ కేసరి సముద్రం చెరువులో అనుమతి లేకుండా మర బోట్ల సహాయంతో చేపలు పడుతూ కనిపించడంతో స్థానిక మత్స్యకారులు వారితో గొడవకు దిగారు. ఈ విషయాన్ని జిల్లా మత్స్యశాఖ అధికారులకు, పోలీసులకు చెప్పినా పట్టించుకోవడంలేదని స్థానిక మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పద్మాలయ ఆచార్యకు "కీర్తి" పురస్కారం



**నాగర్ కర్నూల్ జిల్లా ,సెప్టెంబర్ 04, ( పల్లె వెలుగు దినపత్రిక)** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ హరికథా భాగవతార్ పద్మాలయ ఆచార్యకు అరుదైన గౌరవం దక్కింది.సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ అందిస్తున్న సీతారత్నం డాక్టర్ మిక్కిలినేని రాధాక ృష?మూర్తి కీర్తి పురస్కారం 2023'కి ఆమె ఎంపికయ్యారు .సెప్టెంబరు 4 న హైదరాబాదు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిరంలో నిర్వహించనున్న ప్రదానోత్సవంలో ఆమె ఈ పురస్కారాన్ని అందుకు నున్నారు.పద్మాలయ ఆచార్య తాడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయనిగా పని చేస్తున్నారు..

## శివాజీ సేన అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**శామీర్ పేట్,సెప్టెంబర్ 04(పల్లె వెలుగు), ప్రతినిధి బబికాంత్ :-** శివాజీ సేన అసోసియేషన్ ఆధ్వర్యంలో తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో గల15 వార్డుల్లోని పోతాయిపల్లి గ్రామంలో గణనాథుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు శివసేన యూత్ అసోసియేషన్. ఈ కార్యక్రమంలో శివసేన యూత్ అధ్యక్షులు దుబాక సాయి గౌడ్,మామీడల్లా సంపత్,కురకుల శ్రీకాంత్,కురకుల దేవేందర్,గుజ్జ రఘు ,గుజ్జ రాజు,మామిడ్ల శివ, అనిష్ గౌడ్, చింతల రవికాంత్ రెడ్డి,మామిడ్ల సాయి,మామిడ్ల మహేష్,మామిడ్ల ప్రవీణ్ రాజు ,మామిడ్ల యోగేష్ ,మామిడ్ల సాయి వర్ధన్, మామిడ్ల హర్ష వర్ధన్,మామిడ్ల కార్తిక్, మొహమ్మద్ జాహిద్,జలిగం మనోజ్,బోల్లబోయిన ప్రేమ కుమార్ యాదవ్,బోల్లబోయిన జీవన్ యాదవ్,బోల్లబోయిన అరుణ్ యాదవ్,నిమ్మకాయల భాను,హేమంత్, చింతల లీపున్, మధు, అన్నదాన కార్యక్రమంలో యువకులంతా కలిసి ఈ వేడుకను విజయవంతం చేశారు.




## గణనాథుని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా సురేందర్ రెడ్డి



**పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు):** కడ్తాల్ మండల వంపుగూడ గ్రామంలోని ఈరోజు అంబేద్కర్ యూత్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ పూజ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా సురేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నాయకులు చెల్లంపల్లి మాజీ సర్పంచ్ నాయిని నరేందర్ అమర్నాథ్ రెడ్డి కానం శివ మాధగారి జంగయ్య అంబేద్కర్ యూత్ పోతుగంటి వంశీ పోతుగంటి సుధాకర్ పోతుగంటి సురేష్ పోతుగంటి విగ్నేష్ పాల్గొన్నారు.

**జీఎస్టీ శ్లాబుల్లో మార్పుల పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం.**
**తమ విజ్ఞప్తులు ఫలించాయని ఆనందం.**
**పురుగుమందులు, వ్యవసాయ పరికరాల ధరలు తగ్గి రైతులకు లబ్ధి.**
**ప్రధానికి, కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

# జీఎస్టీ తగ్గింపుతో రైతాంగానికి ప్రయోజనం

**ఏలూరు,చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 4 పల్లె వెలుగు** జీఎస్టీ శ్లాబుల్లో కేంద్రం తీసుకొచ్చిన మార్పుల పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ మండలి సమావేశంలో ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల విధానాన్ని రెండు శ్లాబులకు తీసుకురావడంతో పాటు, బీడీ ఆకులపై, పలు వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గించారు. ట్రాక్టర్లు, ట్రాక్టర్ టైర్లు, విడిభాగాలు, స్పెసిఫైడ్ బయో పెస్టిసైడ్స్, మైక్రో న్యూట్రియంట్స్, స్ప్రింక్లర్లు సహా డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ, ఇతర వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ 5 శాతానికి తగ్గించడంతో రైతన్నకి లబ్ధి కలుగుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. వ్యవసాయ పనిముట్లు, యంత్రాల, కొన్ని రకాల పురుగుమందుల ధరలు తగ్గి రైతాంగానికి మేలు చేకూరుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు.

**రైతన్నపై భారం తగ్గించేందుకు ఏలూరు ఎంపీ కృషి..** వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సాగు ఖర్చు పెరిగిపోవటం, పొగాకు కొనుగోళ్లు, పామాయిల్ ధరలు, కోకో రైతుల సమస్యలపై అనేకమార్లు తాను కేంద్ర వ్యవసాయ, వాణిజ్య శాఖల మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన విషయాన్ని ఈ సందరరేగా ఎంపీ గుర్తు చేశారు. తమ విజ్ఞప్తులను పరిశీలించి ముఖ్యంగా బయో పెస్టిసైడ్స్, వ్యవసాయ పరికరాలు వంటివాటిపై జీఎస్టీ 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ వ్యవసాయ రంగానికి మేలు చేకూర్చుతూ నిర?యం తీసుకున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి, జీఎస్టీ కౌన్సిల్ కి, ప్రధాని నరేంద్ర మోదీ గారికి, ఏలూరు రైతాంగం తరపున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర?యాల వల్ల ముఖ్యంగా డ్రిప్ పరికరాల ధరలు తగ్గి ఏలూరు జిల్లాలో పొగాకు, కోకో, పామాయిల్ ఎక్కువగా సాగు చేస్తున్న రైతులకు మేలు జరుగుతుందని, అదేవిధంగా పురుగుమందులు, వ్యవసాయ పరికరాల ధరలు తగ్గి, ఆ మేరకు రైతాంగంపై భారం తగ్గుతుందని ఎంపీ వెల్లడించారు. ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా రైతాంగానికి మేలు జరిగేలా తనవంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

**రైతు ప్రతినిధుల హర్షం..** పురుగుమందులు, వ్యవసాయ పరికరాలపై జీఎస్టీని తగ్గించడం పట్ల పలువురు రైతు సంఘాల నాయకులు, రైతు ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఆలాగే రైతులు, కార్మిక సంఘాల నేతలు ఎంతోకాలంగా కోరుతున్నట్లుగా బీడీ ఆకులపై జీఎస్టీ 18 శాతం నుంచి 7 శాతానికి తగ్గించడం పట్ల కూడా వారు సంతోషం వ్యక్తం చేశారు. జీఎస్టీ తగ్గింపు నిర?యం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి తమ కష్ట నష్టాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారికి కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.



## జయశంకర్ భూపాలపల్లి జిల్లా బి ఎం ఎస్ హాల్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్న గారి ఆదేశాల మేరకు ఈ నెల 8న పెన్షన్ పెంచాలని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహాధర్నా విజయవంతం చేయండి



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్04** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బి ఎం ఎస్ హాల్లో వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈ నెల 8న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడి పెల్లి శ్యాంబాబు మాదిగ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి అన్నారు %వీ౯ూా,మీ౯ా ఎ౯ూా% ముఖ్య కార్యకర్తల సమావేశం %ఎ౯ూా% జిల్లా అధ్యక్షులు వంశీకృష? గౌడ్ అధ్యక్షతన జరగగాఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మడి పెల్లి శ్యాంబాబు మాదిగ అంబాల చంద్రమౌళి మాదిగలు హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ " ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి గారు బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి , వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు.ఇది ఘోరమైన మోసం అని అన్నారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు.కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష? మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు.అందులో భాగంగా ఈనెల 8వ తారీఖున జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాకు జిల్లా పరిధిలో ఉన్న అన్ని మండలాల నుంచి వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మహాధర్నకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు .

# లక్ష్యం మేరకు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలి...!!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప,చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 4 పల్లె వెలుగు :** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యం మేరకు.. పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. ఎంఐ ట్యాంకులు %ఉ% గ్రౌండ్ వాటర్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, యూరియా లభ్యత %ఉ% ధర నిర?యం, పిఎం కుసుమ్, %జదీ+% మొక్కలు, సౌర/పవన ప్రాజెక్టులుకు సంబంధించిన భూ సమస్యలు, స్వఛ్ఛ ఆంధ్ర అవార్డులు తదితర అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల, ఆర్టీజీఎస్ సిఇఒ ప్రఖర్ జైన్, నెడ్ క్యాప్ ఎండి కమలాకర్ బాబు, తదితర అధికారులు నేరుగా హాజరు కాగా... రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, పలువురు కలెక్టర్లు వర్చువల్ గా పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు.. జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. ప్రస్తుతం.. వర్షాలు కురుస్తున్నందున జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. స్వఛ్ఛ ఆంధ్రా అవార్డుల ప్రదానంకు సంబంధించి.. ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం తరచూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో.. స్థానిక జలవనరులను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలన్నారు. భూగర్భ జల వనరులను పెంపొందించడంతో పాటు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిగా నింపే చర్యలను చేపట్టాలన్నారు. జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదని, ఖరీఫ్ సీజన్ కు తగినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని దేవాలయాల్లో కనీస వసతుల కల్పన ఖచ్చితంగా అమలయ్యేలా దేవాదాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం కుసుమ్ యోజన పథకంను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయలన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సోలార్ పంపులు ఏర్పాటు, గ్రిడ్-కనెక్టెడ్ సోలార్ పవర్ ప్లాంట్లను నెలకొల్పడం ద్వారా వ్యవసాయ ఖర్చులను తగ్గించి.. రైతులకు అదనపు ఆదాయం చేకూర్చేలా సంబందిత వ్యవసాయ, నెడ్ క్యాప్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. "స్వచ్ఛ ఆంధ్ర" అవార్డుల ఎంపికపై సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. అందులో భాగంగా.. స్వఛ్ఛ ఎన్జీవోలు, స్వఛ్ఛ ప్రభుత్వ అధికారులు, స్వఛ్ఛ గురుకులాల ను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.అలాగే.. అభివృద్ధి కార్యక్రమాల పరార్మేన్స్ రిపోర్టును ప్రతి రోజు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ప్రభుత్వ సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, సంబందిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..



## చిన్న పిల్లల ఆచూకీ లభ్యం..

## కొడుకు కూతుర్ని కాల్చి చంపిన కసాయి తండ్రి

## కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర వద్ద మరో చిన్నారి మోక్షిత మృత దేహం లభ్యం.



**అచ్చంపేట సెప్టెంబర్ 4 పల్లె వెలుగు దినపత్రిక:** ఆంధ్ర ప్రదేశ్ ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నుండి గుత్త వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన ఇద్దరు పిల్లలను తెలంగాణ ప్రాంతానికి తీసుకువచ్చి నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ ప్రాంతంలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన విధితమే. తాను హైదరాబాద్ జాతీయ రహదారి మార్గము గుండా అచ్చంపేట, ఉప్పునుంతల పోలీస్ స్టేషన్ పరిధిలో గల హాజీపూర్ నుండి వెల్టూరు పరిధిలో వెళుతున్నట్లు సీసీ కెమెరాలో కనిపించింది. కానీ తాను ఒక్కడే ఆత్మహత్య చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఆ ఇద్దరు చిన్న పిల్లల ఆచూకీ కోసం డీఎస్పీ పల్లె శ్రీనివాస్ సీఐ నాగరాజు ఎస్ఐలు విజయ భాస్కర్ తిరుపతిరెడ్డిలు మరికొంత మంది పోలీస్ సిబ్బంది వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 100 మంది గురువారం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల అనంతరం ముమ్మరంగా గాలింపు చేపట్టగా.. ఉప్పునుంతల మండలం సూర్య తండా సమీపంలో ఇద్దరి పిల్లలను తండ్రి గుత్త వెంకటేశ్వర్లు ముందుగా కాల్చి చంపి వేసినట్టు పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చారు.కన్న తండ్రి అభం శుభం ఎరుగని చిన్నపిల్లలను కర్కశంగా చంపడాన్ని చూసిన సన్నివేశాన్ని పలువురు మనోవేదనకు గురి అయ్యారు. గత వారం రోజులుగా మిస్టరీగా మారిన పిల్లల ఆచూకీ ఎట్టకేలకు ఒక ప్రణాళిక ప్రకారం అచ్చంపేట పోలీసులు సమన్వయంతో గాలింపుతో మృతదేహాలను గుర్తించినట్లు సీఐ నాగరాజు ప్రెస్ కు ఫోన్ ద్వారా తెలిపారు. వారి డెడ్ బాడీలు వివిధ భాగాలుగా అక్కడక్కడ పడిపోయి కనిపించాయి. కేసు నమోదు చేసుకొని అందుకు సంబంధించిన పూర్తి వివరాలను దర్యాప్తు చేస్తున్నామన్నారు. ముగ్గురు పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుటుంబ కలహాలే కారణమా లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్



ఆమనగల్లుమండలం పోలేపల్లి గ్రామానికి చెందిన సిరిగాని లాలయ్య అనే గత అతనికి ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో అతనికి రెండు కండ్లు నరాలు కట్టుకోవడంతో లాలయ్య అనే వ్యక్తి కి రెండు కళ్ళలో కంటి చూప్పు మందగించింది. ఈ విషయం తెలుసుకున్న పోలేపల్లి గ్రామవాసి మాజీ ఎంపిటిసి దోనదుల కుమార్ కంటి చూపు కోల్పోయిన లాలయ్య భార్య కుటుంబ సభ్యులతో తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకుపోవడంతో లాలయ్య ఇంటి నిర్మాణం కోసం సాయం చేయమని అడగడం జరిగింది. లాలయ్య ఇల్లు నిర్మానించేటప్పుడు ఉప్పల చారిట్రబుల్ ట్రస్టు ద్వారా ఇసుక స్టీలు సిమెంటు లాలయ కుటుంబానికి సహకారం చేస్తానని ఉప్పల వెంకటేష్ చెప్పారు. లాలయ్య కుటుంబ సభ్యులతో పాటు పోలపల్లి గ్రామస్తులు వెంకటేష్ అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమరాజు, శ్రీరాములు, లాలయ్య, యాదయ్య, వెంకటయ్య, శ్రవణ్, గ్రామ టిఆర్ఎస్ యూత్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రోళ్ల రాఘవేందర్ గారి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం

## కడ్తాల్ గ్రామంలో గణపతి మండపాల సందర్శనలో ఎర్రోళ్ల రాఘవేందర్

**కడ్తాల్ సెప్టెంబర్ 04 పల్లె వెలుగు దినపత్రిక:** కడ్తాల్ గ్రామంలో వివిధ కుల సంఘాలు మరియు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ మండపాలను తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్‌లి గారు స్థానిక నేతలతో కలిసి గురువారం సందర్శించారు.మండపాలలో ఏర్పాటు చేసిన మహాగణపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి పూజలు చేశారు. అనంతరం కడ్తల గ్రామం 2వ వార్డులో మహా పోచమ్మ గుడి శ్రీ వినాయక మండపం దగ్గర ఎర్రోళ్ల రాఘవేందర్‌లి గారిఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. గణేశ నవరాత్రుల సందర్భంగా గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. ఇది భక్తి, ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోందని,1893లో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జాతీయ ఐక్యత మరియు దేశభక్తి ప్రతిఘటనను పెంపొందించడానికి బాల గంగాధర్ తిలక్ గణేష్ చతుర్థిని ఒక ప్రైవేట్ ఇంటి కార్యక్రమం నుండి పెద్ద ఎత్తున ప్రజా పండుగగా మార్చారనీ, ఆయన బహిరంగ ప్రదేశాల్లో పెద్ద పెద్ద గణేశ విగ్రహాలను ప్రచారం చేశారు, ప్రజలు గుమిగూడి విషయాలను చర్చించుకోవడానికి వీలు కల్పించారు మరియు వేడుకలను జాతీయ గర్వం మరియు ఐక్యత అనే ఇతివృత్తాలతో నింపారు, సామాజిక మరియు రాజకీయ సమీకరణకు ఒక శక్తివంతమైన సాధనాన్ని సృష్టించారనీ,యువత భవిష్యత్తులో ఇలానే సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలి అని ఎర్రోళ్ల రాఘవేందర్ గారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల మాజీ %గ్రూజ% జర్పుల దశరథ్ నాయక్ గారు, సిహెచ్ గంగాధర్ గారు, లు వరప్రసాద్ గారు, చంద్రశేఖర్ గారు, గ్రామ కార్యదర్శి అల్లాజీ గారు, మాజీ %వీూజ% గురిగల్ల లక్ష్మయ్య, కర్రోల్ల భిక్షపతి, చెన్నయ్య,యువజన నాయకులు కంబలపల్లి అంజి, కొప్పు కృష?, కాలే వెంకటేష్, మంకి శ్రీను, కంబలపల్లీ వెంకటేష్, సిద్దిగారి సత్యం, పురుషోత్తం,పోతగల్ల మహేష్, పోతగల్ల మురళీ, కొప్పు వేణు, గ్రామస్థులు, భక్తులు మహిళలు,పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# ప్రభుత్వ ఉపాధ్యాయుల పోస్టులకు ఎంపికైన పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం

పాములపాడు సెప్టెంబర్ 4 పల్లె వెలుగు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాములపాడు మండలంలోని శ్రీ వివేకానంద విద్యావిహార్ ఉన్నత పాఠశాలలో విశిష్టమైన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎంపిక కావడం పాఠశాల ప్రతిష్టను మరింత ఎత్తుకు చేర్చిందని పాఠశాల కరస్పాండెంట్ ఆర్ఎస్సార్ గోపాల్ అన్నారు.

**ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ముగ్గురు** ఈ పాఠశాలలో విద్యనభ్యసించిన నెమలిపురి శారద, శీలం యమునా రాణి, షేక్ ఆఫ్రీన్లు ప్రభుత్వ ఉపాధ్యాయులుగానియమితులయ్యారు. విద్యా రంగంలో సాధించిన ఈ విజయాలు పాఠశాలకు గర్వకారణమని అయన పేర్కొన్నారు. పూర్వ విద్యార్థి బుక్కా నరేంద్ర ప్రభుత్వ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం పాఠశాల గౌరవాన్ని మరింత పెంచిందని విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, కష్టపడి చదివే అలవాటు ఆయన విజయానికి కారణమని గుర్తుచేశారు.సన్మాన సభలో హర్షం సన్మాన సభలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు పూలదండలతో పూర్వ విద్యార్థులను ఆహ్వానించగా, ఉపాధ్యాయులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ వివేకానంద హై స్కూల్ పూర్వ విద్యార్థులు, నెమలిపురి శారద శీలం యమునారాణి, బుక్కా నరేంద్రులు మాట్లాడుతూ "మా పాఠశాలే మాకు బలమైన పునాది వేసిందని ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లనే మేము ఈ స్థానాలకు చేరుకున్నామని ఈరోజు మమ్మల్ని గౌరవించడం మాకు గర్వంగా, బాధ్యతగా అనిపిస్తోంది" అన్నారు. పాఠశాల నిర్వాహకులు రాయపాటి దేవిక మాట్లాడుతూ "మా విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో నిలదొక్కుకోవడం ప్రస్తుత విద్యార్థులకు ఆదర్శం. కృషి, పట్టుదలతో సాధించలేనిది ఏదీ లేదని ఇవి నిరూపిస్తున్నాయి" అని పేర్కొన్నారు. గత నాలుగేళ్లలో 13 మంది పూర్వ విద్యార్థులు హార్టికల్చర్ అగ్రికల్చర్ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వివేకానంద ఉన్నత పాఠశాల ప్రతిష్టను పెంపొందించారన్నారు. విద్యతోపాటు, సామాజిక స్పృహ కల్చరల్ యాక్టివిటీస్, పెద్దలపట్ల గౌరవం వంటి అనేక అంశాలపై విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించడం వల్లే ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడడానికి పాఠశాల వేదికగా మారిందన్నారు ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష?న్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యావ్యవస్థలో సర్వేపల్లి రాధాకృష? చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులకు బెస్ట్ టీచర్స్ అవార్డ్స్ మెమెంటోలను శాలువాలతో సన్మానించారు. ఎస్సే రైటింగ్, వరుణ్ స్పీచ్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ నగదు బహుమతిగా 600 /- షేక్ అలీషా ద్వితీయ బహుమతికి 400 రూపాయలు సయ్యద్ అయాజ్ అలీ, తృతీయ బహుమతుల కింద 200 రూపాయలు ఎం ఉమా శ్రీ నగదు బహుమతులతో పాటు మెమెంటోలు ప్రశంసా పత్రాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో నూతన ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎన్ శారద ఎస్ యమునారాణి, కానిస్టేబుల్ ఎంపికైన బుక్కా నరేంద్ర, వివేకానంద హై స్కూల్ ఉపాధ్యాయులు సి బాలకృష?మ్మ, ఎం సురేంద్ర, ఎస్ హబీబుల్లా , రామస్వామి, నారాయణ ఆచారి, విజయ్, జయలక్ష్మి, నసీమా, అరుణ, పుష్పా మైథిలిప్రియ, రాణి షాజహాన్, ఇంద్రకళ, నూతన ఉపాధ్యాయురాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బనగానపల్లె, కోవెలకుంట్లలో మద్యం బార్ దుకాణాలకు అనుమతి లేదు...

## పర్మిట్ రూములకే అనుమతి

బనగానపల్లె సెప్టెంబర్ 4 పల్లె వెలుగు బనగానపల్లె, కోవెలకుంట్ల లో గత ప్రభుత్వ హయాంలో కొనసాగిన మద్యం బార్ షాప్ లకు ప్రస్తుతం అనుమతి లేకుండా పోయింది. కోవెలకుంట్ల, బనగానపల్లె పట్టణాలు మేజర్ పంచాయితీ లు మాత్రమే నని అధికారులు తేల్చడంతో ప్రభుత్వం తీసుకవచ్చిన నూతన బార్ పాలసీ విధానంలో ఈ ప్రాంతాలు లేకుండ పోయాయి దింతో ప్రస్తుతం నడుస్తున్న వైన్ షాప్ ల వద్ద పర్మిట్ రూంలకే ప్రభుత్వం అనుమతినిచ్చింది. అయితే ఈ పర్మిట్ రూములకు మద్యం దుకాణదారులు అదనంగా 7నుండి 7.30 లక్షలు చెల్లించాలని ప్రభుత్వం నిభందన విధించింది. దింతో మద్యం దుకాణాల యజమానులు సొమ్ములు చెల్లెంచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నియెజకవర్గంలోని ఆయా మండలాల్లో ఉన్న 24 షాపుల్లో పర్మిట్ రూములు నడుస్తున్నాయి. అయితే పర్మిట్ రూమ్ అనుమతికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించడంలో దుకాణదార్లు ఇబ్బందులు ఎదు ర్కొంటూ నెల నెల కొంత చెల్లించే వెసులుబాటును కోరుకొని చెల్లెస్తున్నట్లు సమాచారం.

**ఏరులా గొలుసు దుకాణాలు** నియెజక వర్గంలో ని 5 మండల్లాలోని గ్రామాల్లో బెల్ట్ దుకాణాల మద్యం ఏరుల కొనసాగుతున్నది. ప్రతి గ్రామంలో కిరాణాషాప్, బజ్జిలకోట్టు తోపాటు నాయకుల అనుచరులు మధ్యాన్ని ఏరుల పారిస్తు న్నారు. ఈ దుకాణాలు తెల్లవారు జామునుండి అర్థ రాత్రి వరకు కొనసాగుతున్నాయి.

**సామాన్యున్ని దోపిడీ చేస్తున్న బెల్టు దుకాణాలు** మండల కేంద్రాల్లోని మద్యం షాపుల నుండి తీసుకు వస్తున్న మద్యం బాటిళ్లపై విక్రయదారులు అధికంగా వసూలు చేస్తూ అలవాటు పడిన సామాన్యుని దోపిడీ చేస్తున్నారు పొద్దునంత కష్టం చేసి సాయంత్రం మద్యం తీసుకునే అలవాటున్న పేదలను ఈ బెల్ట్ దుకాణదారులు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వము చీప్ లిక్కర్ను 99 రూపాయలకే విక్రయిస్తుండగా మద్యం షాపుల నుంచి తెచ్చుకున్న గొలుసు దుకాణదారులు చీప్ లిక్కర్ను 130 నుండి 150 రూపాయలకు విక్రయిస్తూ సామాన్యుడిని దోపిడీ చేస్తున్నారు. బీరు బాటిల్ పై 50, విస్కీ బ్రాందీ బాటిల్లపై 100, 150 రూపాయలు నుండి వసూలు చేస్తున్నట్లు సమాచారం

**గొలుసు దుకాణాలపై దాడులు చేయని అధికారులు** గ్రామాల్లో కొనసాగుతున్న బెల్ట్ షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు తమకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. గ్రామంలో విక్రయిస్తున్న మద్యం వ్యాపారులు మండలాల్లోని ఏ షాపులో తెచ్చుకోవాలో అనే విషయాన్ని ముందే షాపు యజమాని నిర?యిస్తుండడంతో అధికారులు బెల్ట్ దుకాణాల వైపు వెళ్లడం మానేశారు . ఈ బెల్ట్ దుకాణాల నుండి ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రతి నెల కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నట్టు పలువురు పేర్కొంటున్నారు.

# పాత లెక్కలు తేల్చాకే ఎన్నికలు నిర్వహించాలి

**పేద ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులకు బిల్లుల తో సహా పైసా పైసా లెక్క చెప్పాలి**

**అహ్మద్ గుడా రెండు పడకల లబ్ధిదారులు**







మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు 04: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, అహ్మద్ గూడ రెండు పడకల లబ్ధిదారులు గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొంతమంది మహిళలు మాట్లాడుతూ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఎలక్షన్ల పేరిట అధికారులు హడావిడి చేయటం పై అభ్యంతరం తెలిపారు. గత సంవత్సరం కాలం నుండి 41 బ్లాక్ లలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కమిటీల ద్వారా దాదాపు ఒక్కొక్క బ్లాక్లో ఆరు లక్షల నుండి 8 లక్షల రూపాయలు మెయింటెనెన్స్ పేరిట వసూలు చేసి సదరు డబ్బులకు అన్ని బ్లాక్ లలో లెక్కలు అప్పజెప్పి , ఆయా బ్లాకుల్లో లెక్కలు సరిగా ఉన్నాయని ఎన్వోసీ తీసుకున్న వారు వారి కుటుంబ సభ్యులు నూతనంగా జరగబోయే ఎలక్షన్లలో పాల్గొనాలని హెచ్చరించారు. అంతేగాని పాత లెక్కలు తేల్చకుండా ఎలక్షన్స్ కి పోవడం సరికాదని, అధికారులు ఒకటికి రెండుసార్లు సదరు విషయంపై ఆలోచన చేసి ఎలక్షన్లను వాయిదా వేయాలని కోరారు. లబ్ధిదారులు నర్సింగ్, సందీప్, పెంటన్న, రాజు, కుమార్ ,మాట్లాడుతూ ఇటీవల జిల్లా కలెక్టర్ రెండు పడకల హౌసింగ్ ను సందర్శించినప్పుడు 16 అంశాలను లబ్ధిదారులు ప్రతిపాదించినప్పుడు వాటిల్లో ఏది నెరవేర్చకుండా కేవలం రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎలక్షన్లు ఒక్కటే పరిగినిలోకి తీసుకోవడం ఏందని ప్రశ్నించారు. కొన్ని బ్లాక్లలో సెల్లార్ లోకి నీళ్లు చేరి లిఫ్ట్ పనిచేయడం లేదని, తొమ్మిదవ అంతస్తుల్లో పగుళ్ళ ఏర్పడి ఫ్లాట్ లోని సామాన్లన్నీ పాడైపోతున్నాయని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఇన్ని సమస్యలు తీర్చకుండా, గతంలో వసూలు చేసిన డబ్బులకు లెక్కలు తేల్చకుండా ఎలక్షన్లో ఏంటని, ఇలాంటి ఎలక్షన్లు జరిగితే ప్రజలకు ఏ మెరుగుతుందని అన్నారు.


# బనగానపల్లె, కోవెలకుంట్లలో మద్యం బార్ దుకాణాలకు అనుమతి లేదు... పర్మిట్ రూములకే అనుమతి

బనగానపల్లె సెప్టెంబర్ 4 పల్లె వెలుగు బనగానపల్లె, కోవెలకుంట్ల లో గత ప్రభుత్వ హయాంలో కొనసాగిన మద్యం బార్ షాప్ లకు ప్రస్తుతం అనుమతి లేకుండా పోయింది. కోవెలకుంట్ల, బనగానపల్లె పట్టణాలు మేజర్ పంచాయితీ లు మాత్రమే నని అధికారులు తేల్చడంతో ప్రభుత్వం తీసుకవచ్చిన నూతన బార్ పాలసీ విధానంలో ఈ ప్రాంతాలు లేకుండ పోయాయి దింతో ప్రస్తుతం నడుస్తున్న వైన్ షాప్ ల వద్ద పర్మిట్ రూంలకే ప్రభుత్వం అనుమతినిచ్చింది. అయితే ఈ పర్మిట్ రూములకు మద్యం దుకాణదారులు అదనంగా 7నుండి 7.30 లక్షలు చెల్లించాలని ప్రభుత్వం నిభందన విధించింది. దింతో మద్యం దుకాణాల యజమానులు సొమ్ములు చెల్లెంచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నియెజకవర్గంలోని ఆయా మండలాల్లో ఉన్న 24 షాపుల్లో పర్మిట్ రూములు నడుస్తున్నాయి. అయితే పర్మిట్ రూమ్ అనుమతికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించడంలో దుకాణదార్లు ఇబ్బందులు ఎదుర్కొంటూ నెల నెల కొంత చెల్లించే వెసులుబాటును కోరుకొని చెల్లెస్తున్నట్లు సమాచారం.

**ఏరులా గొలుసు దుకాణాలు** నియెజక వర్గంలో ని 5 మండల్లాలోని గ్రామాల్లో బెల్ట్ దుకాణాల మద్యం ఏరుల కొనసాగుతున్నది. ప్రతి గ్రామంలో కిరాణాషాప్, బజ్జిలకోట్టు తోపాటు నాయకుల అనుచరులు మధ్యాన్ని ఏరుల పారిస్తున్నారు. ఈ దుకాణాలు తెల్లవారు జామునుండి అర్థ రాత్రి వరకు కొనసాగుతున్నాయి.

**సామాన్యున్ని దోపిడీ చేస్తున్న బెల్టు దుకాణాలు** మండల కేంద్రాల్లోని మద్యం షాపుల నుండి తీసుకు వస్తున్న మద్యం బాటిళ్లపై విక్రయదారులు అధికంగా వసూలు చేస్తూ అలవాటు పడిన సామాన్యుని దోపిడీ చేస్తున్నారు పొద్దునంత కష్టం చేసి సాయంత్రం మద్యం తీసుకునే అలవాటున్న పేదలను ఈ బెల్ట్ దుకాణదారులు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వము చీప్ లిక్కర్ను 99 రూపాయలకే విక్రయిస్తుండగా మద్యం షాపుల నుంచి తెచ్చుకున్న గొలుసు దుకాణదారులు చీప్ లిక్కర్ను 130 నుండి 150 రూపాయలకు విక్రయిస్తూ సామాన్యుడిని దోపిడీ చేస్తున్నారు. బీరు బాటిల్ పై 50, విస్కీ బ్రాందీ బాటిల్లపై 100, 150 రూపాయలు నుండి వసూలు చేస్తున్నట్లు సమాచారం

**గొలుసు దుకాణాలపై దాడులు చేయని అధికారులు** గ్రామాల్లో కొనసాగుతున్న బెల్ట్ షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు తమకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. గ్రామంలో విక్రయిస్తున్న మద్యం వ్యాపారులు మండలాల్లోని ఏ షాపులో తెచ్చుకోవాలో అనే విషయాన్ని ముందే షాపు యజమాని నిర?యిస్తుండడంతో అధికారులు బెల్ట్ దుకాణాల వైపు వెళ్లడం మానేశారు . ఈ బెల్ట్ దుకాణాల నుండి ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రతి నెల కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నట్టు పలువురు పేర్కొంటున్నారు.


# పదోన్నతులు పొందిన వారికి జిల్లాకు కేటాయింపు

**ఎస్! నేనంటే నేనే!**

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 4 : ఎస్ నేనంటే నేనే! బండి ఆత్మకూరు ఎంపీడీవో పోస్టు నాకంటే నాకేనంటూ అధికారులు పోటీలు పడుతున్నారు. నంద్యాల జిల్లాలో ఈఓఆర్డిలు ఏవోలు పనిచేస్తున్న వారికి ఎంపీడీవో లుగా పదోన్నతులు పొందే విషయంపై పలువురిని గురువారం రాత్రి జిల్లాకు కేటాయించారు. బండి ఆత్మకూరులో ఈఓఆర్డిగా ఉన్న రామకృష?వేణికి, మహానంది మండలంలో ఈ ఓ ఆర్ డి గా పనిచేస్తున్న నాగేంద్రకు, పాములపాడు మండలంలో ఏవో గా పని చేస్తున్న గాయత్రి కి, బేతంచర్ల లో పనిచేస్తున్న దస్తగిరి బాబుకు, పదోన్నతులు కల్పించే విషయంపై నంద్యాల జిల్లాకు కేటాయించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంపీడీవో పోస్టుల నియామక విషయంలో వీరంతా తమ పలుకుబడులను ఉపయోగించి ఎంపీడీవో పోస్టులను పొందేందుకు రాజకీయ ప్రయత్నాలను చేసుకుంటూ ఉన్నారు. చాలామంది ఈ ఓ ఆర్ డి లు ఏవోలు బండి ఆత్మకూరు ఎంపీడీవో పోస్టును పొందేందుకు ఉ వీళ్లూరుతున్నారు. నంద్యాల జిల్లాకు కేటాయించే విషయంలో ఇప్పటికే రాజకీయ నాయకులు మంత్రుల నుండి సిఫారసు లేఖలు తెచ్చుకొని, బండి ఆత్మకూరు ఎంపీడీవో పోస్టు నాకంటే నాకంటూ చెప్పుకుంటున్నారు. నలుగురిలో ఒకరు సొంత రెవెన్యూ డివిజన్లో పనిచేస్తున్న కారణంగా బండి ఆత్మకూరు ఎంపీడీవో పోస్టు దక్కకపోవచ్చు అని పలువురు భావిస్తూ చర్చించుకుంటున్నారు

# బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ని పరిశీలించిన కేఆర్ ఎంబి చైర్మన్



పాములపాడు సెప్టెంబర్ 4 ( పల్లె వెలుగు పాములపాడు మండలం భాంచర్ల గ్రామ సమీపంలో గల బాణీకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ని కృషా? రివర్ మేనేజ్మెంట్ బోడి చైర్మన్ బీపీ పాండే సభ్యుడు జాంటెడ్ ఇవాళ పరిశీలించారు కేఆర్బి చైర్మన్గా నియమితులైన తర్వాత తొలిసారి కర్నూలు ఉమ్మడి జిల్లాలో గల జలాశయాలు పరిశీలించినట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు రెగ్యులేటర్ నుండి నీటి విడుదల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు వారి వెంట ఏసీ ప్రతాప్ ఈ నాగేంద్ర డి ఈ నగేష్ రామిరెడ్డి ఏఈ దేవేందర్ ఇతర ఇరిగేషన్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# దళితుల భూమిని దళితులకు చెందేల చర్యలు తీసుకోవాలి- లింగాల నాగరాజ్



పాములపాడు సెప్టెంబర్ 4 పల్లె వెలుగు : పాములపాడు మండలం ఏం పెంట గ్రామానికి చెందిన దళితుల భూమిని దళితులకు చెందే విధంగా చర్యలు చేపట్టాలి లింగల స్వాములు అన్నారు ఈ సందర్భంగా ఆత్మకూరు ఆర్డీవో గారికి వినతి పత్రం సమర్పిస్తూ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు గ్రామస్తులు ఆనందరావు సామేలు యువరరాజు ప్రసాదు మాట్లాడుతూ ఏం పెంట గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన స్థలాల గురించి గతంలో చాలాసార్లు ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది కానీ మొదట 1979లో గవర్నమెంట్ వారు ఎస్సీ దళితులకు ఇళ్లస్థలాలకు కొంత భూమిని కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది అందులో దళితులకు 52 సెంట్లు ఇండ్ల స్థలాల కింద మిగిలి ఉన్నది అటువంటి భూమిని అదే గ్రామానికి చెందిన గంట స్వామి రెడ్డి అనే భూస్వామి అదర్ ఖాతా నంబరు వేసి దొంగ రిజిస్టర్ చేయించుకున్నాడు ఆ రోజుకు ఎస్సీ హరిజనవాడ గ్రామకంఠం కింద ఉన్నసర్వే నెంబర్ 322 సీలో ఉన్న 52 సెట్ల భూమిని జాయింట్ కలెక్టర్ ద్వారా అధికారుల బలంతో రద్దు చేయించి మిగులు భూమి కింద కనపరిచినారు కనుక సర్వే నంబర్ 321/.సి 322.ఆ 324. సి 322/సి 12.16 సెంట్లు భూమిని జిల్లా సర్వే ద్వారా సర్వే చేయించి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో అవకతవకలకు పాల్పడిన అధికారులపై లోకయుక్త మానవ హక్కుల కమిషన్కు వెళ్తామని వారు హెచ్చరించారు

# టార్పాలిన్ పట్టలను పంపిణీచేసిన ఎండిఓ నూర్జహాన్



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 4 పల్లె వెలుగు ప్రస్తుత వర్షాకాల సీజన్లో రైతన్నలకు ధాన్యం ఆరబోసు కునేందుకు టార్పల్లిన్ పట్టలు ఉపయోగకరంగా ఉంటాయని ఆళ్లగడ్డ ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు గురువారం బాచేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పట్టల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అహోబిలం శ్రీనివాస సేవా సంస్థ ఆధ్వర్యంలో బాచేపల్లి, బాచేపల్లితాండ, ఆర్ కృషా?పురం, అహోబిలం కొండంపల్లె, గ్రామాల కు చెందిన 175 మంది రైతులకు టార్పాలిన్ పట్టలను అహోబిలం శ్రీనివాస సేవ సంస్థ నిర్వాహకులతో కలిసి ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి టిడిపి మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డిల తో కలిసి ఎంపీడీవో నూర్జహాన్ రైతు సోదరులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క పట్టా 4500 అయితే దానిని కేవలం 1650 రూపాయలకె 175మంది రైతు సోదరుల కు పంపిణీ చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు రైతు సోదరులఅభివృద్ధి ధ్యేయంగా అహోబిలం శ్రీనివాస్ సేవా సంస్థ తమ ఉదార స్వభావాన్ని చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ అగస్టిన్ రాజ్ ఆధ్వర్యంలో సి ఎస్ ఐ క్యాంబెల్ హాస్పిటల్ సస్యశ్యామలం

**మునుపెన్నడు లేని విధంగా సుందరవదనంగా తీర్చిదిద్దిన డాక్టర్**

**మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాయిలో 150 మంది సిబ్బంది**


**గతంలో లేని విధంగా 12 మంది డాక్టర్లు తో సేవలు**

జమ్మలమడుగు సెప్టెంబర్ 04 పల్లె వెలుగు మంచితనానికి మారుపేరుగా పిలుచుకొనే సీఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి .ఏ.అగస్టిన్ రాజ్ జమ్మలమడుగు ప్రాంత ప్రజలందరికీ సుపరిచితుడే, ఈయనకు సౌమ్యుడిగా, ఎవరిని నొప్పించకుండా హాస్పిటల్ లో ఉండే సిబ్బందిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారనే ముద్ర ఈయనపై ఉంది. అసంతృత్తులు గాని, వర్గ విభేదాలు కానీ రాకుండా చూడటంలో ఈయన కీలకపాత్ర పోషిస్తున్నారు. సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ రాయలసీమలోనే ప్రథమంగా 120 సంవత్సరాలకు పైబడి నుంచి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న ఘనత మన సిఎస్ఐ కామెల్ హాస్పిటల్ కి చెందింది. ఈ ఆసుపత్రి అత్యవసర సమయాలలో ముందుగా గుర్తొచ్చే ఆసుపత్రి క్యాండిల్ హాస్పిటల్ మాత్రమే అని చెప్పడంలో సందేహం లేదు. దానికి కారణం డాక్టర్ జి ఏ అగస్టిన్ రాజ్ అని ప్రజలు అనుకుంటున్నారు. ఈయన ఏ సమయంలో అయినా ఏ వైద్యానికైనా అన్ని విధాలుగా ప్రజలకు సహకరిస్తూ వైద్యం కోసం వచ్చే రోగులతో ప్రేమగా పలకరిస్తూ ,నాణ్యమైన వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యమని డాక్టర్ అగస్టిన్ రాజ్ ఎన్నో సందరాలేలో తెలియజేస్తూ ఉంటారు.

**డాక్టర్ అగస్టిన్ రాజ్ 2018 ఆగస్టు 15న ప్రమాణస్వీకారం** డాక్టర్ అగస్టిన్ రాజ్ 2018 ఆగస్టు 15న సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అక్కడనుండి ఆయన వెను తిరగలేదు. క్యాంబెల్ హాస్పిటల్ ను అభివృద్ధి పథంలో నడిపి, రాయలసీమ స్థాయిలో క్యాంబెల్ హాస్పిటల్ ను ప్రజలలో చెరిగిపోని ముద్ర వేశారు. గతంలో లేని విధంగా 12 మంది డాక్టర్లు,150 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకొని హాస్పిటల్ ను ముందుకు సాగిస్తున్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కార్పొరేట్ స్థాయిలో 100 పడకలతో అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పించి ప్రజలకు సేవ చేస్తున్నారు. ఒకప్పుడు క్యాంబెల్ హాస్పిటల్ కాంపౌండ్ లోపల ముళ్ళ పొదలతో నిండి ఉండేది. ఈయన సూపరింటెండెంట్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి కాంపౌండ్ లోపల ముళ్ళ పొదలు లేకుండా క్యాంబెల్ హాస్పిటల్ ఆవరణంలో పరిశుభ్రతను ఏర్పాటు చేశారు. అలాగే హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ ,ఈ హెచ్ ఎస్ ప్రజలకు అందుబాటులో ఉంచి, పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం పొందే విధంగా చేస్తున్నారు.

**ఉచిత మెగా వైద్య శిబిరంతో మరింత ముందడుగు** జమ్మలమడుగు ప్రాంత ప్రజలకు క్యాంబెల్ హాస్పిటల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి ఒక్క నెల మొత్తం ఉచితంగా చూపించుకునే అవకాశం కల్పించినారు. అలాగే షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి ఉచితముగా టోకెన్, షుగర్ మందులపై 25% డిస్కౌంట్ ఇచ్చి పేద మధ్యతరగతి కుటుంబాలకు వెసులుబాటు కల్పించారు. జమ్మలమడుగు ప్రాంత ప్రజలలో పేదలకు తక్కువ ధరలకు వైద్యం అందించడంలో క్యాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టిన్ రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారని, రోజు రోజుకు హాస్పిటల్ అభివృద్ధి చేస్తూ, హాస్పిటల్కు సరిపడా కార్మికులను తీసుకుంటూ మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్నారని జమ్మలమడుగు ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టిన్ రాజ్ క్యాంబెల్ హాస్పిటల్ లో ఎక్కువ కాలం ఉంటే హాస్పిటల్ అభివృద్ధి ఇంకా ఇంకా ముందుకెళ్తుందని మనమందరం ఆశిద్దాం..



# జిల్లాలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకూడదు






**-జిల్లాలో యూరియా సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . పల్లె వెలుగు ):ప్రస్తుత వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుద్ధ పనులను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం సచివాలయంలోని సిఎస్ కానారేన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎంఐ ట్యాంకులు %ఉ% గ్రౌండ్ వాటర్, సానుకూల ప్రజా ద ృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, యూరియా లభ్యత %ఉ% ధర నిర?యం, పిఎం కుసుమ్, %ఇజదీ+% మొక్కలు, సౌర/పవన ప్రాజెక్టులుకు సంబంధించిన భూ సమస్యలు, స్వఛ్ఛ్ ఆంధ్ర అవార్డులు, తదితర అంశాలపై వీడియో సమావేశం నిర్వహించారు.నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాల్ నుంచి వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష? చరణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలకు మలేరియా డెంగు, వంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. బేతంచర్లలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధచూపి ఆ ప్రాంత ప్రజలు అంటు వ్యాధులకు గురి కాకుండా చూడాలన్నారు. జిల్లాలో యూరియా సమస్య పై ఎక్కడ కూడా వ్యతిరేక వార్తలు రాకూడదని ఎక్కడైనా వ్యతిరేక వార్తలు వచ్చినట్లయితే వెంటనే స్పందించి సమస్య పరిష్కరించి డి పి ఆర్ ఓ ద్వారా ఖండన ఇవ్వాలన్నారు. నంద్యాల జిల్లాకు అవసరానికి మించి యూరియా అందుబాటులో ఉందని రైతులు అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. యూరియాను అక్రమంగా తరలించిన అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు యూరియా సరఫరా, పంపిణీపై ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే, నంద్యాల కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్: 08514-293903 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ యూత్ అసోసియేషన్ గణేష్ శోభాయాత్ర వేడుకలు



అమరాపురం నంది పత్రిక న్యూస్ సెప్టెంబర్ 04: మండల పరిధిలోని హేమావతి దిగువ ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ తరపున ఘనంగా గణేష్ శోభాయాత్ర వేడుకలు నిర్వహించినట్లు, అంబేద్కర్ యూత్ యువకులు తెలిపారు. గణేశ శోభాయాత్ర వేడుకలు మహిళలు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ శోభాయాత్ర వేడుకలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు యువకులు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ శోభాయాత్రను ఘనంగా నిర్వహించినట్లు అంబేద్కర్ యూత్ యువకులు తెలిపారు. గణేశ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శోభయాత్ర కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందఠరేగా స్వామివారికి అర్చకులు రంగురంగుల పూలతో అలంకరణ చేసి విశేష పూజలను నిర్వహించారు. అనంతరం శోభయాత్ర సందఠరేగా స్వామివారి ఊరేగింపు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ జరిగింది. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు మహిళలు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. శుభ యాత్ర సందఠరేగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎఎస్ఐ రామాంజనేయులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం సెప్టెంబర్ 04పల్లె వెలుగు లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (04.09.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవ ృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించ బడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష?, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవ ృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వ ృక్షానికి దత్తాత్రేయ వ ృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందఠరేలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో న ృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది.న ృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, న ృసింహసరస్వతీస్వామి అద ృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర?యించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే న ృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో



చేసిన ఒక ఆసనంపై కూర్చొని, క ృషా?నదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అద ృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణి చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (పల్లె వెలుగు):ముఖ్యమంత్రి సహాయ నిధి పేద రోగులకు ఎంతో మేలుచేస్తుందని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.గురువారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఆళ్లగడ్డకు చెందిన ముక్కమల్ల తులశమ్మ అను భాధితురాలికి రూ. 3,6252 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు సహకరించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి భాధితురాలి కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## ఫిరోజ్ పుట్టినరోజు కు రక్తదానం చేసిన షేక్ వహీదా




నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . పల్లె వెలుగు రాజకీయ నాయకుల పుట్టినరోజు వేడుకల్లో రక్తదానం చేయడం మగవారిని చూశాం.తెలుగుదేశం యువనాయకుడు ఎన్.ఎం.డి.ఫిరోజ్ పుట్టినరోజు వేడుకల్లో తెలుగుదేశం వీర మహిళ షేక్ వహీదా రక్తదానం చేసి ఔరా అనిపించుకుంది.గతంలో తల్లి వద్ద పుట్టినరోజు వేడుకలు చేసినే ఫొటోను ఇచ్చి తల్లిని గుర్తుచేసే ఫోటో ఇవ్వడం తో ఫిరోజ్ కళ్లలో ఆనందభాష్పాలు రాల్చారు.అభిమానంతో వహీదా రక్తదానం చేయడంతో ఆమెకు సర్టిఫికెట్ అందించారు.రక్తదానం లో మహిళలు కూడా ఇవ్వవచ్చని సందేశం చేయడం విశేషం.

# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.



కేసముద్రం, సెప్టెంబర్ 04(పల్లె వెలుగు: భారత రెండవ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ జయంతిని పురస్కరించుకుని విద్యారంగంలో ఉపాధ్యాయులు చేసే నిస్వార్థ సేవలు, అంకితభావాన్ని గౌరవించుకోవడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ జయంతి సందఠరేగా గురువారం కేసముద్రం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గౌడ సంఘం ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల అంకితభావం, క ృషికి కృతజ్ఞతలు తెలియజేయడమే గురుపూజోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని, ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ, విద్యార్థులకు జ్ఞానాన్ని పంచే గురువుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి అదుతేమైన క ృషికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అమూల్యమైనది. వారు అందించే మార్గ దర్శకత్వం, బోధన, ప్రోత్సాహం విద్యార్థుల భవిష్యత్తును రూపుదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఉపాధ్యాయులు తమ జీవితాలను విద్యార్థుల అభివ ృద్ధికి అంకితం చేస్తారు. వారి అదుతేమైన క ృషిని స్మరించుకుంటూ, వారి పట్ల హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందఠరేగా మండలంలోని 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, కోట కనకయ్య, బండారు నరేందర్, కె చంద్రశేఖర్, వి.రాజశేఖర్, మరియు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు గోపాల శ్రీధర్, బీరం జనార్ధన్ రెడ్డి, కీర్తి



నాగయ్య, భద్రు నాయక్, గుండు సురేందర్, నరసింహ రాజు, భూక్య శ్రీను, వోమ సంతోష్, మండల రాజు, కె.శ్రీశైలం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శ్రీ గణేష్ నవరాత్రుల సందర్భంగా 9వ రోజు అన్న ప్రసాద కార్యక్రమాలు. తరలివచ్చిన భక్తజనం.





ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4 ( పల్లె వెలుగు) ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాలలో శ్రీ గణపతి నవరాత్రుల సందఠరేగా, 9వ రోజు ఉత్సవ మండపాల వద్ద ఘనంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అనేకమంది భక్తజన సందేహం స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించేందుకు, తండోపతండాలుగా, తరలివచ్చారు. వెంకటాపురం మండల కేంద్రంలోని రజక బజార్, మరియు గిరిజన సహకార సంస్థ జి. సి. సి వద్ద నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందఠరేగా శ్రీ గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా ఎన్ఎండి ఫిరోజ్ జన్మదిన వేడుకలు





నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . ( పల్లె వెలుగు) ):నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ జన్మదిన వేడుకలు వారి అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందఠరేగా నంద్యాల మండలం , గోస్పాడు మండలం , నంద్యాల టౌన్ నుంచి అశేషంగా అభిమానులు తరలివచ్చి కేకులు కట్ చేపించడం జరిగింది. అలాగే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు అన్నదాన కార్యక్రమం మరియు పండ్లు బెడ్లు మరియు హాస్పిటల్ శానిటేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బ్లడ్ బ్యాంకు ను ప్రారంభించడం జరిగింది అలాగే నిరుపేద వికలాంగురాలైన మహిళకు వీల్ చైర్ బహుకరించడం జరిగింది

ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నాపై చూపిన ప్రజల ఆదర ఆభిమానాలకు రుణపడి ఉంటానని అందరికీ కృతజ్ఞత తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com